హైదరాబాదు ఎడిషన్ HYDERABAD-EDITION

304719 304719

ఉదయం * PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

హైదరాబాదు
మంగళవారం
2-9-1975
THE ANDHRAPATRIKA
Regd. H/HD-231

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం: 62
సంచిక: 151
పుటలు: 4
వెల: 25 పైసలు



గ్రామీణ ప్రజలకు ఉపాధి సౌకర్యాల విస్తరణ కార్యక్రమం: రాష్ట్రపతి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 1: పట్టణాలు, నగరాల్లో జనాభా ఒత్తిడిని తగ్గించేందుకుగాను గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి సౌకర్యాలు పెంపొందించేందుకు ప్రభుత్వం పథకాలు తయారు చేయాలని, రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడిక్కడ సూచించారు.

నగరంలో హుస్సేన్‌సాగర్ టాంక్‌బండ్‌కు అభిముఖంగా ఇందిరా జాతీయ పార్కు నిర్మాణానికి రాష్ట్రపతి నేటి సాయంత్రం శంకుస్థాపన చేశారు.

రాష్ట్రపతి తమ ప్రసంగం కొనసాగిస్తూ పట్టణాల్లోపరిశ్రమలుకేంద్రీకృతంకావడంవల్ల వాటి జనాభా విపరీతంగా పెరిగిపోతున్నదని గ్రామాలనుండి ప్రజల వలస వస్తున్నారని, ఈ పరిస్థితిని అరికట్టేందుకు గ్రామీణ ప్రాంతాల్లో విస్తారంగా ఉపాధి సౌకర్యాలు కల్పించే చర్యలు తీసుకోవాలని అన్నారు.

నగరాల్లో మురికివాడల నిర్మూలనకు భారీ ఎత్తున కృషి చేసి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు పూనుకోవడం అధికారుల బాధ్యత అయితే, ఈ కార్యక్రమం జయప్రదం చేయడానికి సహకరించవలసిన బాధ్యత ప్రజలపైకలదని రాష్ట్రపతి ఉద్బోధించారు.

గత రెండేళ్లుగా గ్రామ ప్రాంతాలనుండి ప్రజలు పట్టణాలకు వలస రావడం మరీ ఎక్కువ అయిందని రాష్ట్రపతి అన్నారు. జనాభాపెరుగుదల, పౌరసమస్యల పరిష్కారం చేయడం అధికారులకు కష్టతరం కావుతోందని అన్నారు. పట్టణాల్లో తగిన సదుపాయాలు లేవనే విషయం అంగీకరించవలసి వుంటుందని రాష్ట్రపతి పేర్కొన్నారు.

పౌరులకు సంతోషం కలిగించేందుకు హైదరాబాద్‌లో ఇందిరా జాతీయ పార్కు నిర్మాణం సకాలంలో నిర్మాయించబడిన ఉత్తమ కార్యగా రాష్ట్రపతి అభివర్ణిస్తూ, నగరవాసులందరూ ఈ పార్కు ప్రయోజనం పొందగలరని, ప్రతి మొహల్లాలోను ఇట్టి సౌకర్యం కలిగించడానికి విరివిగా ఉద్యానవనాలు నిర్మించవలసిందిగా ఆయన నగరపాలక సంస్థకు సూచించారు.

హైదరాబాద్ సుందరమైన నగరంగా ఖ్యాతి కెక్కిందని, అయితే గత 15 నిళ్లలో ఇక్కడ జనాభా పెరిగిందని, వచ్చే కొద్ది సంవత్సరాల్లో నగరంలోను, పరిసరాల్లోను మరికొన్ని పరిశ్రమలు అవతరించబోతున్నందున, జనాభా ఇంకా పెరిగే సూచన ఉందని రాష్ట్రపతి వివరించారు.

పెద్ద ఉద్యానవనాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహాయం లభిస్తున్నందున, నగరంలోని ప్రతివాడలోను ఉద్యానవనాలు నిర్మించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం, పురపాలక సంఘాలు చేపట్టాలని రాష్ట్రపతి సూచించారు.

నగర పారిశుధ్యం మెరుగు పరచడానికి పౌరుల సహకారం పూర్తిగా అవసరమని, వ్యక్తిగత లాభాలుగాక, సమష్టి శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని ప్రజలు సహకరించాలని శ్రీ అహ్మద్ విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు ముఖ్యమంత్రి శ్రీ జంగిం వెంగళరావు ప్రసంగిస్తూ, జంట నగరాల సమగ్రాభివృద్ధికి, నగర సౌందర్యాన్ని పెంచడానికి, ఈ ఉద్యానవన నిర్మాణం నాందీప్రస్తావన అని పేర్కొన్నారు. నగర జనాభా పెరిగిపోవడం, గృహ వసతి, ఆరోగ్య రక్షణ, రవాణా సమస్యలు అధికమయ్యాయని, వీటి పరిష్కారానికి వివిధ సంస్థలు, శాఖలమధ్య సమన్వయం అవసరమని ముఖ్యమంత్రి చెప్పారు. హైదరాబాద్ నగరానికి, నగరాభివృద్ధి సంస్థ చట్ట రీత్యా ఏర్పాటుకు వీలు కలుగజేయబడినదని, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి పట్టణాలకు ఇట్టి సంస్థలు ఏర్పడగలవని ముఖ్యమంత్రి తెలియజేశారు.

అంతకుముందు పురపాలక శాఖమంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు స్వాగతం చెబుతూ 1991 వరకు జంట నగరాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తయారు చేసినప్రణాళిక పథకాలు త్వరలో ప్రకటించబడగలదని అన్నారు. ఇందిరా జాతీయ ఉద్యానవనం 80 ఎకరాల్లో రూ. 60 లక్షల వ్యయంతో దశ దశలుగా నిర్మింపబడుతుందని శ్రీ సుబ్బరాయుడు వివరించారు. నగర పాలక పంపుత ప్రత్యేకాధికారి శ్రీ నరేంద్ర లూథర్ వందన సమర్పణ చేశారు.



రాష్ట్రపతి శ్రీ ఫఖరుద్దీన్ అలీఅహ్మద్ సెప్టెంబర్ 1 న హైదరాబాద్‌లో ఇందిరా నేషనల్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర గవర్నర్ శ్రీ ఓబులరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు కూడా చిత్రంలో వున్నారు.

సినాయ్ ఒప్పందం

జెరూసలెం, సెప్టెంబరు 1: ఇస్రాయిల్—ఈజిప్టు దేశాలమధ్య సినాయ్ తాత్కాలిక ఒప్పందంపై నేడిక్కడ సంతకాలు జరిగాయి.

అమెరికా విదేశాంగమంత్రి డా. హెన్రీ కిసింజర్ 12 రోజులపాటు అటూ ఇటూ తిరిగి మంతనాలు జరిపినమీదట ఈ ఒప్పందం సాధ్యపడింది. ఈ ఒప్పందం మధ్య ప్రాచ్యంలో అరబ్‌లకు, యూదులకు మధ్య శాంతి నెలకొనడానికి దారితీసే ప్రథమ చర్య అని డా. కిసింజర్ అన్నారు.

ఈ ఒప్పందం కాకుండా సమితి తటస్థ మండలంలో అమెరికా వాలంటీర్లను నిలిపే సమస్యకు సంబంధించి ఈజిప్టు, ఇస్రాయిల్ అమెరికాల మధ్య జరిగిన మరో ఒప్పందంపై డా. కిసింజర్ సంతకం చేశారు.

బిచ్చగాని వేషంలో సబ్ ఇన్‌స్పెక్టర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 1: పలువోసపు దోపిడీ, దొమ్మి కేసులకు సంబంధించి పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న అంతర్రాష్ట్ర నేరస్థుడు కాకు సుందరరామయ్య అనే సుందరామరెడ్డిని గుంటూరు అరండల్‌పేట సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. వి. సాయిబాబా బిచ్చగాని వేషంలో వుండి పట్టుకొన్నట్లు, యిక్కడ ఉన్నత పోలీసు వర్గాలు వెల్లడి చేశాయి. విజయవాడ సత్యనారాయణపురంలో శివాలయం వద్ద శ్రీ సాయిబాబా మూడు రోజులు బిచ్చగాడి వేషంలో బిచ్చమెత్తి, నిద్రాహారాలు లేకుండా గడిపి 26వ తేదీన దొంగతనం దాడిలో రెడ్డిని పట్టేసి "తోటి బిక్కకు"లను ఆశ్చర్య చకితులను చేశారు. శ్రీ సాయిబాబా డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో సెలెక్ట్ అయిన సబ్‌ఇన్‌స్పెక్టర్.

కోర్టుల పరిధినుండి తప్పించినంత మాత్రాన ఎన్నికలు అక్రమం కాజాలవు: నిరేన్ డే వాదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: ఎన్నికల వివాదాన్ని న్యాయస్థానం పరిశీలించడం అనేది రాజ్యాంగం ప్రాతిపదిక వ్యవస్థలో ప్రధాన అంశంకాజాలదని అటార్నీ జనరల్ శ్రీ నిరేన్ డే నేడు సుప్రీంకోర్టులో వాదించారు.

అయిదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ముందు ప్రభుత్వం తరపున నేడు వాదన ప్రారంభిస్తూ దేశంలోని న్యాయస్థానాలకు ఎన్నికల వివాదాలను పరిశీలించేహక్కును తొలగించినంత మాత్రాన దేశంలో స్వతంత్రంగా స్వేచ్ఛగా ఎన్నికలు జరుపడం సాధ్యం కాదని వాదించడం సరి కాదని ఆయన అన్నారు.

రాజ్యాంగం 39వ సవరణను సవాలు చేసిన శ్రీ శాంతి భూషణ్ వాదానికి ప్రత్యుత్తర మిస్తూ ఆయన పై విధంగా పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రాతిపదిక స్వరూపాన్ని మార్చే సవరణ ద్వారా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నిక చెల్లకుండనడం సవ్యం కాదని శ్రీ శాంతి భూషణ్ వాదించారు.

శ్రీ శాంతి భూషణ్ వాదాన్ని త్రోసిపుచ్చుతూ ఒకరిద్దరు వ్యక్తుల ఎన్నికలకు సంబంధించిన వివాదాలను పరిశీలించే అధికారాన్ని కోర్టులకు లేకుండా జేసినంత మాత్రాన రాజ్యాంగం ప్రాతిపదిక స్వరూపానికి ఏమీ భంగం వాటిల్లదని శ్రీ నిరేన్‌డే కోర్కొన్నారు.

ఫ్రాన్సు జర్మనీ, ఇటలీ, మలేషియా, ఫిలిప్పీన్స్ దేశాలలోను అమెరికా, ఇంగ్లాండు, సహా అనేక పాశ్చాత్య ప్రజాస్వామ్య దేశాలలోనూ ఎన్నికల వివాదాలు ఆయా దేశాల శాసన సభలే తేలుస్తాయని శ్రీ నిరేన్‌డే చెప్పారు. ఒక్క పశ్చిమ జర్మనీలో మాత్రమే శాసన సభల నిర్ణయానికి వ్యతిరేకంగా న్యాయస్థానంలో వివాదాన్ని తేల్చే అవకాశం రాజ్యాంగపరంగా వున్నదని శ్రీ డే అన్నారు.

పశ్చిమ జర్మనీ రాజ్యాంగం గడిచిన ప్రపంచ యుద్ధానంతరం రూపొందించబడినందువల్ల ఆ దేశాల రాజ్యాంగంలో అట్టి అవకాశం ఎందుకు కల్పించ బడినదో న్యాయస్థానం అవగాహన చేసుకోగలదని శ్రీ అటార్నీ జనరల్ అన్నారు.

పోర్చుగల్ సేనాధిపతిగా గొన్సాల్వెస్ నియామకం: విమానబలం వ్యతిరేకత

లిస్బన్, సెప్టెంబరు 1: ఇంకోరోజులో జనరల్ వాస్కోగాన్ సాల్వెజు పోర్చుగల్ సాయుధ బలాల అధిపతిగా ప్రమాణస్వీకారం చేయనున్నారనగా ఆదేశపు విమాన బలం అయిన పట్టు వ్యతిరేకతను నేడు వ్యక్తం చేసింది. కమ్యూనిస్టులు నియంత్రిస్తున్నామని తాము వ్యతిరేకిస్తున్నట్లు విమానబలంవారు తెలియ జేశారు.

చిత్రహింసకు స్వస్తి: బ్రహ్మానంద రెడ్డి సూచన

చౌకు ముస్తాక్ లేఖ

ఢక్కా, సెప్టెంబరు 1: బాంగ్లాదేశ్ చైనా దేశాలమధ్య సంబంధాలు ఉభయ దేశాలు, ప్రజల అవసరాల దృష్ట్యా మరింత దృఢం కాగలవని ఆశిస్తున్నామని బాంగ్లాదేశ్ అధ్యక్షుడు ఖాండాకర్ ముస్తాక్ అహ్మద్ చైనా ప్రధాని చౌ ఎన్ లైకు పంపిన ఒక సందేశంలో పేర్కొన్నట్లు, బి. ఎస్. ఎస్. వార్తాసంస్థ తెలియజేసింది.

ప్రధాని చౌ ఎన్ లై పంపిన సందేశానికి ప్రత్యుత్తరమిస్తూ, బాంగ్లాదేశ్ చైనాను గుర్తించడం ఉభయ దేశాల ప్రజల మధ్య గల సన్నిహిత సంబంధాల గురించి మళ్లీ ఒకసారి తెలియజేయడమే కాగలదని ఆయన పేర్కొన్నట్లు ఈ వార్తాసంస్థ తెలిపింది.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: నేరాలను దర్యాప్తుచేసే సందర్భంగా చిత్రహింస పద్ధతులను ఎంతమాత్రం సహించరాదని దేశీయాంగ మంత్రి శ్రీ కాను బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రులకు వ్రాసిన ఒకలేఖలో పేర్కొన్నారు.

ప్రజలతో పోలీసులు వ్యవహరించవలసిన తీరు తెన్నుల విషయంలో ప్రాయబడిన ఈ లేఖలో పోలీసుల నేరాల దర్యాప్తు విషయంలో, ముఖ్యంగా బలహీనవర్గాలకు చెందిన వారివిషయంలో చిత్రహింస పద్ధతులు అనుసరిస్తున్నారని వస్తున్న ఆరోపణలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేయబడింది.

ఖాదాలకు రిపోర్టు చేయబడిన కేసులన్నిటినీ నమోదు చేయవలసిన అవసరాన్ని, దర్యాప్తులో చిత్రహింస పద్ధతులకు స్వస్తి చెప్పవలసిన అవసరాన్ని పోలీసు అధికార్లకు మరోసారి తెలియచేయవలసిందిగా శ్రీ రెడ్డి తమ లేఖలో ముఖ్యమంత్రులను కోరారు.

పోలీసులు తమ దర్యాప్తులో శాస్త్రీయ పద్ధతులను, నేరస్థులమనఃతత్వం ప్రాతిపదికపై రూపొందించబడిన పద్ధతులనూ అనుసరించాలని ఆయన కోరారు.

నంద్యాల సహకార చక్కెర ఫాక్టరీ

కర్నూలు, సెప్టెంబరు 1: నంద్యాల సహకార చక్కెర ఫాక్టరీ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతించిందని, ఈ ఫాక్టరీకి ప్రభుత్వం ఒక మానేజింగ్ కమిటీని ఏర్పాటు చేసిందని లోక్‌సభ సభ్యుడు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య వెల్లడించారు.

ఈ ఫాక్టరీ నిర్మాణానికి రు 5 కోట్ల ఖర్చు అవుతుంది. ప్రాంతీయులందరూ కలిసి ఖర్చుటికి రు 250 లక్షల షేరు డబ్బాన్ని పోగుచేశారు మరో రు 50 లక్షలు సేకరించడానికి కృషి జరుగుతుందని ఆయన విశదం చేశారు.

ఒకే వ్యక్తిపద్ద 70 రేషన్ కార్డులు

కొచ్చిన్, సెప్టెంబరు 1: ఎర్నాకులంలోని రేషనింగు అధికారులకు ఒకేవ్యక్తి 70దాకా రేషన్ కార్డులను అప్పగించాడు.

ఈ కార్డులపై అతనికి వారానికి మొత్తం 1100యూనిట్ల బియ్యం అవగా దాదాపు ఎనిమిది క్వింటాళ్ల బియ్యం చేవేసిన అధికార ప్రతినిధి ఒకరు నిన్న తెల్పారు.

తెలంగాణా తెలుగుల జీవితంలో కృష్ణరాయ ఆంధ్ర భాషా నిలయం పాత్ర: జలగం ప్రశంస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 1: రాజధానిలో శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం అభివృద్ధికోసం రాష్ట్రప్రభుత్వం అవసరమయిన సహాయమంతా చేయగలదని ముఖ్యమంత్రి శ్రీజలగం వెంగళరావు నేడిక్కడ వాగ్దానం చేశారు.

భాషానిలయం 75 వ స్థాపన దినోత్సవాలను ప్రారంభిస్తూ, తెలుగుజాతి సర్వతోముఖాభివృద్ధికి, ముఖ్యంగా భాషా వికాసానికి ఈ నిలయం చాలా సేవ చేసిన దన్నారు.

తెలంగాణాలో తెలుగుభాష మాట్లాడే ప్రజల జీవితంతో తెలంగాణా చరిత్రతో భాషా నిలయం చరిత్ర ముడివడివున్నదని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణా, ఆంధ్ర అనే తారతమ్యం లేకుండా యావదాంధ్ర దేశపు మహామహులెందరో ఈ గ్రంథాలయంతో సంబంధాలు కలిగివున్నవారన్నారు. దేశంలో రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక రంగాలలో వచ్చిన మహుళికమయిన అనేక మార్పులకు కారణమయిన ఎన్నో ఉద్యమాలు శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయం లోనే చిగురువేసినవని ఆయన పేర్కొన్నారు. ఈ నిలయం వెనుకవున్న ఆ చరిత్రను జాగ్రత్తగా భద్రపరచవలసివున్నదనీ, ఈ గ్రంథాలయాన్ని ఇంకా విజయవంతంగా ముందుకు తీసుకుపోవడానికి తాము పూర్తి సహాయ సహకారాలు అందజేయగలమనీ హామీ నిచ్చారు.

గ్రంథాలయాలశాఖామంత్రి శ్రీ సి. హెచ్. దేవానందరావు సభకు అధ్యక్షత వహిస్తూ, ప్రభుత్వపరంగా తగు సహాయ సహకారాలు అందగలవని హామీ నిచ్చారు. తెలుగు భాషను తెలుగు ప్రజలే మరిచిపోతున్న రోజులలో ఈ గ్రంథాలయం తెలుగు భాషా వ్యాప్తి చేస్తున్న కృషి అత్యంత గణనీయమన్నారు. తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం గట్టి కంకణం కట్టుకుని పని చేస్తున్నదన్నారు.

ఈ సందర్భంలో ఒక ప్రత్యేక సంచికను అధికార భాషా సంఘం అధ్యక్షుడు శ్రీ వానిలాల గోపాలకృష్ణయ్య విడుదల చేస్తూ ఈ గ్రంథాలయం 74 సంవత్సరాల జీవితాన్ని ముగించిన ఈ సమయంలో తెలుగు జాతి జీవితమంతా ఒకసారి జ్ఞప్తికి వస్తున్నదన్నారు. ఈ గ్రంథాలయం సుస్థిరంగా నిలబడడానికి ప్రభుత్వ సహాయం ఉదారంగా లభించాలన్నారు.

గ్రంథాలయ ఉపాధ్యక్షులు శ్రీ అవ్వా సత్యనారాయణరావు ప్రసంగిస్తూ, ఏ సంకుచితభావాలూ లేకుండా యావదాంధ్రదేశంలో తెలుగు భాషా వికాసానికి నిరంతరంగా కృషి చేస్తూ, అనేక కార్యక్రమాలకు భాషానిలయం ప్రధాన కేంద్రంగా నిలిచిందన్నారు.

డా. దాశరథి మాట్లాడుతూ, తెలుగు ప్రజలంతా ఒక్కటే అని శ్రీ వెంగళరావుగారు జరిపిన ప్రపంచ తెలుగు మహా సభలకు అంకురార్పణ భాషా నిలయంలోనే జరిగినదనీ, సమగ్ర స్వరూపం గలిగిన గ్రంథాలయం యావదాంధ్రంలోనూ ఇదొక్కటేనన్నారు.

20 సూత్రాల పథకంక్రింద చౌకగా పుస్తకాలు తయారు చేసుకోవడానికి అవసరమయిన సరికరాలు సమకూర్చాలని వున్నదనీ, ప్రభుత్వం ఆ అంశాన్ని గట్టిగా అమలు జరిపితే, ఉత్తమ రచయితలకు ఎంతోమేలుకలుగుతుందనీ, ఉత్తమ గ్రంథాలు గ్రంథాలయాలకు లభించగలవనీ డా.దాశరథి పేర్కొన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు డా. బి. రామరాజు అనేక జాతీయ, రాజకీయ, సాంఘిక, భాషా ఉద్యమాల ఈ గ్రంథాలయానికి సంబంధంవుందనీ, దీనిని యావదాంధ్రానికి పవిత్రంగా, ఒక స్ఫూర్తిని ప్రసాదించిన కేంద్రమనీ మరువరాదనీ, ప్రభుత్వం ఈ సంస్థకు సంపూర్ణ సహాయం చేయాలనీ అన్నారు.

భాషా నిలయం అధ్యక్షుడు శ్రీ కొండపల్లి వాసుదేవరావు స్వాగతం చెబుతూ, నిలయం అభివృద్ధికి ప్రభుత్వం ఉదారంగా సహాయపడాలని కోరారు. భాషానిలయం కార్యదర్శి శ్రీ యం. యల్. నరసింహారావు నిలయం సంక్షిప్త చరిత్రను చదివి వినిపించారు.

నంద్యాల సహకార చక్కెర ఫాక్టరీ

కర్నూలు, సెప్టెంబరు 1: నంద్యాల సహకార చక్కెర ఫాక్టరీ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతించిందని, ఈ ఫాక్టరీకి ప్రభుత్వం ఒక మానేజింగ్ కమిటీని ఏర్పాటు చేసిందని లోక్‌సభ సభ్యుడు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య వెల్లడించారు.

ఈ ఫాక్టరీ నిర్మాణానికి రు 5 కోట్ల ఖర్చు అవుతుంది. ప్రాంతీయులందరూ కలిసి ఖర్చుటికి రు 250 లక్షల షేరు డబ్బాన్ని పోగుచేశారు మరో రు 50 లక్షలు సేకరించడానికి కృషి జరుగుతుందని ఆయన విశదం చేశారు.

ఈక్వెడార్‌లో తిరుగుబాటు

బగోటా, సెప్టెంబరు 1: ఈక్వెడార్‌లో తిరుగుబాటు వచ్చినదని, అధ్యక్షుడు గ్విలర్మో రోడ్రిగ్వెజు లారాను సాయుధ బలాలు అధికారం నుంచి నెట్టి వేశాయని క్విటో రేడియో నేడు వెల్లడించింది.

ఈ రేడియో ప్రసారం నేడిక్కడ వినిపించింది.

జనరల్ లాన్‌గొంబా లెజు నాయకత్వంలో తిరుగుబాటు దళాలు క్విటోలోని అధ్యక్ష భవనాన్ని స్వాధీనం చేసుకున్నాయని, నిన్న అర్ధరాత్రి దాటిన తరువాత టాంకులతో దాడి చేసిన మీదట అధ్యక్ష భవనం నాశనమైనదని ఈ రేడియో తెలిపింది.

అధ్యక్ష భవనానికి సమీపంలో గల ఇతర భవనాలను కూడా తిరుగుబాటుదారులు స్వాధీనం చేసుకున్నారని ఈ రేడియో ప్రసారం తెలియజేసింది.

ఇది ఇలా ఉండగా క్విటోనుంచి ప్రసారమయిన ఇతర రేడియో వార్తలు రాజధాని లోని పోలీసు బలం అధ్యక్షుడు రోడ్రిగ్వెజు లారాకు విధేయంగా వున్నదని, ఈ పోలీసు దళం జనరల్ గొంబాలెజు మీద దాడిచేస్తోందని తెలియ జేశాయి. ఈ ప్రసారాలు కూడా తిరుగుబాటుదారులు అధ్యక్ష భవనాన్ని స్వాధీనం చేసుకున్న వార్త ధృవపరచాయి.

అయితే ఈ రేడియో వార్తలేవీ జనరల్ రోడ్రిగ్వెజులారాకు గాని ఆయన కుటుంబ సభ్యులకు గాని ఏమైనదో తెలుపలేదు.

ఈ రోజునే ఇంతకుముందు అధ్యక్షుడు రేడియో ద్వారా ఒక ప్రకటన చేస్తూ తాను క్విటోకు 150 కిలోమీటర్ల దూరంలో వున్న లిమా బాంబాలో వున్నానని, అక్కడి సేనలు తనకు బలపరుస్తున్నాయని తెలిపారు. తిరుగు బాటును అణచి వేయడానికి తాను ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. లిమా బాంబాలో చాలా పెద్ద సైనిక స్థావరం వుంది.

హైకో ఫ్యాబ్రిక్స్

హైద్రాబాద్ కేంద్ర చేనేత సహకారసంఘ రజతోత్సవాలు
మరియు వినాయకచవితి పండుగ ప్రత్యేక విక్రయాలు
ది 2-9-75 నుండి 9-9-75 తేదీ వరకు
(వారపు సెలవులు మినహాయించి)

10% రూపాయి 1 కి 10 పైసల ప్రత్యేక రిబేటు

మా అన్ని హైకో ఫ్యాబ్రిక్స్ విక్రయశాలలలో మాత్రమే యివ్వబడుచున్నది.
ఈ సదవకాశమును వినియోగించుకొనుటకు మీకు సవినయముగా గల
హైకో ఫ్యాబ్రిక్స్ విక్రయశాలలకు విచ్చేయ గోరుచున్నాము.
2—4—437, రాంగోపాల్‌పేట, సికింద్రాబాదు మరియు 8/81 స్టేషన్‌రోడ్ వరంగల్, మరియు విజయ టాకీసు కెదురుగా, ఏలూరు రోడ్డు, విజయవాడలో
ప్రత్యేక తగ్గింపు కౌంటర్లలో 20% నుండి 50% ధర తగ్గింపుతోపాటు 10% రిబేటు కూడా ఇవ్వబడును.

బి. శ్రీరాములు, B.Sc., L.L.B.
చైర్మెన్, హైద్రాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘం లిమిటెడ్,
నారాయణగూడ, హైద్రాబాదు. (ఆం. ప్ర.)

ప్రాంతీయ బాంకుల స్థాపన: కేంద్రప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: భారత ప్రభుత్వం ప్రాంతీయ గ్రామీణ బాంకులను స్థాపించాలని నిర్ణయించింది. వీటిలో 15 బాంకులను అక్టోబర్ 2 లోపునగానీ, లేక 1975 ఆఖరులోగా గానీ స్థాపించటం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలోని చిన్న రైతులు, బలహీన వర్గాల అవసరాల నిమిత్తం ఈ బాంకులను ఏర్పాటు చేస్తున్నారు.

1977 ఏప్రిల్ 1 లోపున యిలాంటి 50 బాంకులను స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రతి బాంకుకు రు. ఒకకోటి పెట్టుబడి అనుమతించ బడగలదు. చెల్లించబడిన పెట్టుబడి రు. 25 లక్షలుగా నిర్ణయించబడ గలదు. ఇందు కేంద్రం పెట్టుబడి 50 శాతం నామా, రాష్ట్రం పెట్టుబడి 15 శాతంగానూ నిర్ణయించబడింది. గ్రామీణ బాంకును నెలకొల్పే బాంక్ 35 శాతం పెట్టుబడి పెట్టగలదు. ఈక్విటీ భాగస్వామ్యంలో ఇతర వ్యక్తుల సంస్థల పెట్టుబడి వుండదు.

ఒక కార్య బృందం సిఫార్సులపై ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుంది. ఈ బాంకులను వెనుకబడిన ప్రాంతాలలోను గిరిజన ప్రాంతాలలోనూ ఏర్పాటు చేయటం జరుగుతుందని కేంద్ర ఆర్థిక శాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియ చేసింది.

కొత్త ప్రాంతీయ బాంకులను సహకార బాంకులతో సమానంగా చూచే విధంగా రిజర్వ్ బ్యాంక్ చట్టాన్ని సవరించాలనికూడా ప్రభుత్వం నిర్ణయించింది.

న్యూయార్కు, సెప్టెంబర్ 1: భారత విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు విమానంలో ఇక్కడికి వచ్చారు. న్యూయార్కుకు వస్తూ త్రోవలో ఆయన కొలంబియా రాజధాని బొగోటాలో కాసేపు ఆగి అధ్యక్షుడు లోపెజుతో చర్చలు జరిపారు.

రాజుపాళయం రాజులకు సుస్వాగతం

పి.ఆర్. రామసుబ్రహ్మణ్యరాజు B.sc

గణవరంలో చింతలపాటి సూరప రాజు శిలావిష్కరణోత్సవము 1—9—75 సాయంకాలం జరుగుతుంది. తమిళనాడులోని ప్రసిద్ధ ఇండస్ట్రియలిస్టు రాజపాళయం పూసపాటి రామసుబ్రహ్మణ్యరాజ బి.ఎస్‌సి. గారు (చేర్‌మెన్ ఆఫ్ రాంక్‌గ్రూప్ ఇండస్ట్రీస్) శిలావిష్కరణ చేస్తారు. ఈ ఉత్సవమునకు రాజపాళయంలోని ప్రముఖులంతా వస్తున్నారు. ఈ విజయం ఆంధ్రదేశ, తమిళదేశా భావ సమైక్యతకు తోడ్పడుతుంది.

ఆంధ్ర దేశం నుంచి బదువందల సంవత్సరములకు పూర్వం వలస పోయి తమిళనాడు రాజపాళయంలో స్థిర నివాసులై ప్రవాసాంధ్రులైన రాజులు రాజకీయార్థిక రంగములందు ముందంజ వేసి ఘనత వహించియున్నారు.

సుప్రసిద్ధ వదాన్య శేఖరులైన శ్రీపూసపాటి రామసుబ్రహ్మణ్యరాజ గారితో పదహారు మంది రాజులుకూడా వచ్చియున్నారు. వారిలో ముఖ్యులు

1. నంబూరి రామచంద్రరాజుగారు (జానకిరాం మిల్సు వోనర్సు)
2. గొట్టుముక్కల పింగళ్ళ రాజు EX మేజర్ జనరల్
3. మందపాటి చంద్రశేఖరరాజు (రాజపాళయంరాజన్‌కాలేజికరస్పాండెంట్)
4. పూసపాటి భీమరాజు
5. పూసపాటి అన్నయరాజు
6. మందపాటి రాధాకృష్ణరాజు
7. పూసపాటి జగన్నాథరాజు.
8. బహుభాషావేత్త ముదునూరిజగన్నాథరాజు
9. ముదునూరి కుమారస్వామి రాజు.

రాజపాళయం రాజులకు సుస్వాగతం ఇస్తూ
ఆంధ్రప్రదేశ్ గ్రామముల సందర్శిన ఏర్పాట్లు చేస్తున్నాము.

ఇట్లు:
శ్రీ చింతలపాటి వర ప్రసాదమూర్తి రాజుగారు
శ్రీ జి.ఎస్. రాజుగారు (సిరీస్), రాట్ల బలరామరాజు
శ్రీ సాగిరాజు రామరాజు (భద్రం) గార్లు

మునిసిపల్ కమర్షియల్ కాంప్లెక్సు భవనాల
శంకు స్థాపన ఉత్సవ స్థలం మార్పు

1975 సెప్టెంబర్ 2 వ తేదీ మంగళవారం సాయంత్రము 5-30 గంటలకు హుస్సేన్‌సాగర్ టాంకు బండ్‌వద్ద (మత్స్యశాఖ ఎదురుగా) భారత రాష్ట్రపతిచే జరుగవలసిన మునిసిపల్ కమర్షియల్ కాంప్లెక్సు భవనాల శంకుస్థాపన ఉత్సవ స్థలం వాతావరణం కారణాలవల్ల

రవీంద్ర భారతికి మార్చబడినది.

శంకుస్థాపన తేదీ, సమయాలలో మార్పులేదు.
ఆహ్వానితులందరూ మార్పును గమనించ ప్రార్థన.
అసౌకర్యానికి చాల చింతిస్తున్నాము.

మునిసిపల్ కార్పొరేషన్, హైద్రాబాద్.

గంటల పంచాంగం

శ్రీ రాక్షస నం. శ్రావణ బహుళ ఏకాదశి 1975 సెప్టెంబరు 2 మంగళవారం బహుళ దశమి ప.2—01, పుష్యమి రా. 11.24,సర్వం౫.12.06ం1.36కు 1975 సెప్టెంబరు 3 బుధవారం బహుళ ద్వాదశి ప. 11—26 పుష్యమి రా. 9—19,సర్వం ఉ.6.42ం8.10కు.

ఆంధ్రపత్రిక

ఒకరే యని యొసరించిన
నరవర యప్రియము తన మనంబునకును దా
పరులకు వలి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్.
(మహాభారతము.)

శ్రీ రాక్షస నం. శ్రావణ బహుళ ఏకాదశి
మంగళవారం

పట్టణాల సమస్య

కడచిన మూడు దశాబ్దాలుగా ముఖ్యంగా ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం నుంచీ పట్టణాల జనాభా విపరీతంగా పెరిగిపోతూ ఉండటం చూస్తున్నదే. ఇది ఒక మనదేశానికేగాక, ప్రపంచవ్యాప్తంగా అన్నిదేశాలకూ ఒకసమస్యగా తయారయింది. ఈమధ్య ప్రపంచబాంకు ప్రచురించిన నివేదికను బట్టి, పెరుగుదల రేటు దామాషాలోనే కొనసాగితే ఈ శతాబ్దాంతానికి పట్టణాల జనాభా 82 కోట్ల నుంచి 223 కోట్లకు పెరిగే అవకాశం ఉన్నది. మనదేశంలో కూడా ఇప్పుడు 12 కోట్లుగాఉన్న పట్టణ జనాభా మహా పాతికేళ్లలో 30 కోట్లకు పెరుగుతుందని అంచనా.

పట్టణాల జనాభా పెరగడానికి, అనితీవమైన ఒత్తిడికి గురికావడానికి ప్రధానకారణం పల్లె ప్రాంతాలనుంచి జనం విశేషంగా వలసరావడం. ఇప్పుడీ వలస ఒక వెఱ్ఱివలా తయారయిందని అంటున్నారంటే అది అతిశయోక్తి ఏమీ కాదు. ఇటీవలికాలంలో కలకత్తా, బొంబాయి, ఢిల్లీ, మదరాసు, హైదరాబాదు వంటి మహానగరాలలోనేగాక, చిన్నపెద్ద అన్నిపట్టణాల జనాభా అనూహ్యంగా మూడు నాలుగు రెట్లు పెరగడమే ఇందుకు నిదర్శనం. జనాభా ఇలా పెరిగిపోవడంవల్ల మురికివాడల సంఖ్య ఎక్కువకావడం, గృహవసతి, నీటి సరఫరా, పారిశుద్ధ్యం, వైద్యం వగయిరా కనీస సౌకర్యాలు కూడా కరువై పట్టణజీవితం దుర్భరమవుతూ ఉండటం తెలిసిందే. అసౌకర్యంగా, అనారోగ్యకరంగా పెరిగిపోతున్న పట్టణాలను ఒక క్రమపద్ధతిలో అభివృద్ధిపరచి పట్టణ జీవితంలో ఇప్పుడు ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించడానికి సమగ్రమైన విధానం ఏదీ ఇప్పటికీ లేదు. పట్టణాభివృద్ధి విధానాన్ని త్వరగా రూపొందించి అమలు జరపకపోతే ప్రమాదకరమైన పరిణామాలు సంభవమని కేంద్ర ప్రణాళికా శాఖ సహాయమంత్రి మొన్న ఒక పద్యస్సులో మాట్లాడుతూ చేసిన హెచ్చరిక ఈ సందర్భంలో గమనార్హం.

పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం రూపొందించే విధానం ఎటువంటిదైనా పట్టణాలకు పల్లెప్రాంతాల ప్రజల వలసను నివారించడానికి ప్రయత్నించకపోతే పరిస్థితిలో రాగల పెద్ద మార్పేమీ ఉండదు. పల్లెలలో బ్రతుకు తెరువులేక అక్కడి జనం పొట్టచేతబట్టుకుని బస్తీల కెగబాకుతున్న విషయం తెలిసిందే. వీరి ఈ వలసను నివారించగలగాలి అంటే, అక్కడే జీవనోపాధి లభించగలిగేలా ఏర్పాట్లు చేయడం అవసరం. ఇందుకు ఇప్పుడు పట్టణ ప్రాంతాలలో నెలకొల్పే పరిశ్రమలను పల్లెపట్టులలోనే ఏర్పాటుచేసి, పరిశ్రమలను వికేంద్రీకరించడం, వ్యవసాయోత్పత్తులు ముడిపదార్థాలుగా వినియోగించే పరిశ్రమలను అక్కడ పెంపొందించడం ఒక మార్గం. గ్రామ ప్రాంతాలలో ఇప్పుడు విద్యుత్తు, రవాణా సౌకర్యాలు పెంపొందిస్తున్నారు గనుక, పరిశ్రమలను ఆ ప్రాంతాలలో నెలకొల్పడం పెద్దసమస్య కాదు. దీనికితోడు గ్రామాలలో కుటీర పరిశ్రమలకు చేయూతనిచ్చి, స్వయం వృత్తిపై ఆధారపడి బ్రతికేవారికి అన్నివిధాల తోడ్పడం కూడా అవసరం. ఇది జరిగినప్పుడు పల్లెప్రజలు బస్తీల కెక్కవలసిన అగత్యం ఆపేస్తే ఉండదు. కనుక పట్టణాభివృద్ధి విధానంలో పల్లెప్రాంతాల సమస్య కూడ ఒక ప్రధానభాగం కావాలి.

దక్షిణదేశపు శాంతి నికేతనము

మదనపల్లెలోని బిసెంటు దివ్యజ్ఞాన కళాశాల గత అరవై సంవత్సరాలుగా ఉన్నత విద్యాభోధనలో ఎనలేని కృషి చేస్తూ, యీ సంవత్సరము వజ్రోత్సవము ఎంతో గర్వంగా చేసుకొంటున్నది. డా. అనీబిసెంటు నతివే స్థాపించబడ్డ యీ కళాశాల కాల గమనములో ఎదురైన ఎన్నో సమస్యలను విజయవంతముగా ఎదుర్కొని, ఏ లక్ష్యాల సిద్ధికై స్థాపించబడిందో ఆ లక్ష్యసాధన కృషిలో ఉన్నత విద్యాభివృద్ధి కార్యకలాపములలో కొనసాగివస్తున్నది. ఈ నాడు మన దేశంలోనే గాక, విదేశాలలో సైతము అనేక రంగాల్లో గొప్ప గొప్ప పదవులు నలంకరించిన వారు తమ గొప్ప తనానికి "దివ్యజ్ఞాన కళాశాల"లోనిదరువు, మదనపల్లెలో

శ్రీ కె. ఎస్. ఎస్. శేషన్

అందిన ఉత్తేజమే అని చెప్పుకోవడం నిజంగా మన కందరకు గర్వకారణం.

ఉన్నత పాఠశాల

బిసెంట్ థియోసాఫికల్ కళాశాలను నాంది 1887 సం.లో స్థాపించబడిన ఉన్నత పాఠశాల అనవచ్చు. అది లోకల్ బోర్డు సంస్థవారిచే నిర్వహింపబడుచుండినది. ఆ మరు సంవత్సరము మద్రాసులో విజయవంతముగా జరిగిన దేశీయకాంగ్రెస్ సభలను పురస్కరించుకొని, మదనపల్లెలోని కాంగ్రెసు కార్యకర్తలు "కాంగ్రెస్ హైస్కూల్" అను పేరొక పాఠశాలను స్థాపించిరి.

క్రైస్తవ మిషనరీలచే స్థాపించబడిన 'మిషన్ హైస్కూల్' పీటలో పోటీ మైనందున 1892 సం.లో దానికి 'మదనపల్లె హైస్కూల్'అను పేరు పెట్టబడింది.

కళాశాల పుట్టుక

1913 లో థియోసాఫికల్ సొసైటీ ప్రెసిడెంట్ (అధ్యక్షుడు) అయిన డాక్టర్ అనీబిసెంటు అధ్యక్షతన స్థాపించబడినది. మదనపల్లె హైస్కూల్ నిర్వహణ బాధ్యతను యీ క్రొత్త సంస్థకు అప్పజెప్పడమైనది. 1914 సం.లో మదనపల్లె హైస్కూలును కళాశాల స్థాయికి పెంచుటకు ట్రస్టువారు నిర్ణయించి నిష్ణాతవిద్యాలయము నుండి అనుబంధము పొందుటకు గాను అనుమతి పొందారు. 1915 జూలై 19 వ తేదీన లాంఛనముగా కళాశాల ప్రారంభింపబడింది. అది రాయలసీమలో మొట్ట మొదటి కళాశాల.

దేశ స్వాతంత్ర్య పోరాటోద్యమంలో మదనపల్లె పట్టణం, అచ్చటి బిసెంటు దివ్యజ్ఞాన కళాశాల విశిష్టమైన ప్రధాన పాత్ర వహించినవని చెప్పవచ్చు. కళాశాల స్థాపకురాలైన అనీబిసెంట్ ప్రమోసెట్టిన హోమ్ రూల్ ఉద్యమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు చేరి స్వరాజ్య సిద్ధికై ప్రభుత్వమునకు వ్యతిరేకముగా పోరాటము కొనసాగించిరి. అప్పుడు మదనపల్లి కళాశాల విద్యార్థులు ఆదేశపూరితులై

కళాశాల భవనాలలో ఒకవిభాగం.

ప్రభుత్వ వ్యతిరేక పోరాటమును కొనసాగించిరి. ఆ సంవత్సరము సెప్టెంబరు నెలలో ఆమె విడుదల గావబడ్డదిగాని, మదనపల్లె కళాశాల మద్రాసు విశ్వవిద్యాలయమునుండి అనుబంధము కోల్పోయింది. ప్రభుత్వం తీసుకున్న అట్టి చర్యకు నిరుత్సాహ పడక డా. బిసెంటు కళాశాలను రవీంద్రనాథ్‌టాగూర్ అధ్యక్షతన గల జాతీయ విశ్వవిద్యాలయమునకు అనుబంధము గావించెను.

1919 సం. బిసెంటు దివ్యజ్ఞాన కళాశాల చరిత్రలో మిక్కిలి ప్రాధాన్యత వహించియున్నది. ఆ సంవత్సరములో విశ్వకవి, నోబుల్ బహుమతి గ్రహీత గురుదేవ్ రవీంద్రనాథ్ టాగూరు కళాశాలను సందర్శించి ఇచ్చట రాధాపు బడు లోపలు (ఫిబ్రవరి 25 నుండి మార్చి 2 వరకు) పాఠ బోధ చేసెను. తిరిగి వెళ్ళు సమయములో రవీంద్రుడు మదనపల్లె దివ్యజ్ఞాన కళాశాలను "దక్షిణ దేశపు శాంతి నికేతనము' అని శాసించెను.

తరలింపు-పునరుద్ధరణ

బిసెంటు దివ్యజ్ఞాన కళాశాల తన లక్షలకొద్దీ విలువ గల ఆస్తులను ఎదుర్కొనడము వాటిని విజయవంతముగా పరిష్కరించుకొని తన కృషిని కొనసాగించుతూ వుంది. 1921 సం.లో కళాశాల సంఖ్య బాగా తగ్గినందున కళాశాల మద్రాసుకు తరలింపబడి అచ్చట అడయారులోని జాతీయ కళాశాలలో విలీనము చేయబడినది. కాని డా. అనీబిసెంటు, సర్ సి.పి. రామస్వామి అయ్యర్ వంటి వారి అవిరళ కృషి వలన 1923 సం. జూన్ నెలలో కళాశాల మదనపల్లెలో పునరుద్ధరింపబడింది. 1926 సం.లోనే కళాశాలలో డిగ్రీ తరగతులు ప్రారంభింపబడడముచే మదనపల్లె కళాశాల మొదటి తరగతి కళాశాలగా రూపొందింపబడింది.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ స్థాపన జరగడముతో కళాశాల క్రొత్త విశ్వవిద్యాలయము క్రిందికి చేర్చబడి ప్రస్తుతము కొనసాగుచున్నది.

నేటి హోటళ్ల పరిస్థితి

అయ్యా! ఈ రోజుల్లో బజారుతోపాటు 'హోటళ్ళు' కూడా పెరిగి పోతున్నాయి. కాని వాటిలో పరిశుభ్రత నానాటికి దిగజారిపోతున్నాయి. ఎంత రాదగ్గ బోర్డు పెట్టినా అంటురోగులు ప్రవేశిస్తూనే వుంటారు. అంటురోగాలు జయపరచే కన్నుడితాలు అనుకోబక్కరులేదు. అవి శరీరంలోపలే దాగి వుండవచ్చు. త్రాగిన గ్లాసులన్నీ నీళ్ళటబ్‌లో ముంచడం దానియందే కడిగటం. మళ్ళీ ఉపయోగించటం బరుగు తోంది. ఆ విధంగా కడగటంవలన అదే ఉపయోగించటం వలన అనేక విధాలైన జబ్బులు రావటానికి అవకాశాలున్నాయి. మంచి నీళ్ళ గ్లాసులు లెప్పుడప్పుడు 'వేళ్ళు' అన్ని గ్లాసులలో ముంచి తేస్తూ వుంటారు. ఇది క్షమించరాని తప్పు. ఆ విధంగా కాకుండా ప్లేటులు ఉపయోగించవచ్చును గదా! బయటికి కన్పడే నాటలోనే ఇంత అసరిశుభ్రత కన్పడుతున్నప్పుడు ఇక లోపల ఎటువంటి అమానుషత్వాలు జరుగుతున్నాయో ఎవరు వూహించ గలరు? రాపుపు హోటల్ యజమానులందరూ ఈ విషయాలయందు తగిన జాగ్రత్తలు తీసుకుంటే అన్నివిధాల నుంచిది అని భావిస్తున్నాను.

జె. నరసింహమూర్తి, సాటమీద, గుడివాడ (కృష్ణా జిల్లా)

తెలుగు చిత్రాలు

అయ్యా, మన తెలుగు చిత్రాలు ఎక్కువ శాతం యితర భాషల నుండి డబ్బింగ్‌చేస్తున్నారు. అవి ఏ నాటికైన అపజయం పాలవక తప్పదు. అని ఎందరో పాత్రికులు వ్రాస్తున్నారు. అలా అయిపోవడం పాపపాటు. ఒక భాష చిత్రాన్ని ఇంకొక భాష చిత్రంగా తీయడంలో తప్పులేదు. ఉదాహరణకు విజయవంతమైన కొన్ని చిత్రాలు యిక్కడ నేడు పరస్తున్నారు. (1) జంజీర్, (నిప్పులాంటి మనిషి), (2) దున్మాత్ (కైదిబాబాయ్). (3) ఆగ్రేలెంజా (మంచివాడుపులు) (4) నిక్పోరియా నెం. 203 (అంధేరీ దొంగలే) (5) నమాలా డాగ్ (దొరబాబు) ఈ చిత్రాలన్నీ విజయవంతమైనవే! మన నిర్మాతలు ఈ మధ్య ఏదో ఒక సినిమాను కాశ్మీర్ షూటింగ్ పటమ నిజయవంతం చేస్తే అందరూ అదే సీసరి తీయడంలో అపజయం తప్పదు. ప్రజలుకోరేది, కాశ్మీర్ షూటింగ్‌లుకాదు, కలర్ చిత్రాలుకాదు, మంచి కథాబలం గల చిత్రాలు. ఇకముందు మంచి కథాచిత్రాలను నిర్మాతలచేస్తే, తప్పక నిజయచిత్రాలు కాగలవు. ఒక భాష చిత్రాన్ని డబ్బింగ్‌చేయడం పొరపాటు కానేకాదు.

ఎన్. వెంకటస్వామి, ఎస్. ట. ర్. అగ్రికల్చరల్ ఆఫీసు యోగ్యరాజవీధి, గద్వాల

మన సంస్కృతి రక్షణ

అయ్యా! కర్మకాండను చేయు వేదపండితులు జీవనము నానాటికిని దుర్భరమగుచున్నది. వారు సమతనమందు వారములు చేసుకుని, నానాపాట్లు పడి వేదము ముక్కల నభ్యసించుటతో కష్టముల నుండి గట్టెక్కుట లేదు. ప్రజల దాతృత్వము తగినంత లేకపోవుటచేత యాచనా వృత్తికి పాల్పడు చున్నారు. కక్కుర్తితియ్ కాని కడుపు నిండుటలేదు. మనకు చేటలో పడిన లోజు నుండి కాటికి పోవు వరకే కాక, సిమ్మట అపరకర్మకు కూడ అవసరమైన వేద జ్ఞానులకు మనము చేయు ఉపచారము అత్యల్పముగా నున్నది. ఏదో ఒక రోజున, ఒక ముఖ్య పట్టణమున లేక ఒక సదస్సున ఏ నలుగురు పండితులకో శాలువలు కప్పి, దక్షిణలిచ్చినంత మాత్రాన వారి పొట్ట కూటి సమస్య తీరుట లేదు. మనకు అన్ని విధములుగా అవసరమైన ఈ పండిత లోకమునకు పూర్వమున మన దేశమును పాలించిన ప్రభుత్వములు భూదానములు చేసేడివి. అట్టి భూదాన పత్రముల పట్టనే, నేడు మనము మన దేశ చరిత్ర తెలియు చున్నది.

ఈ నాడు మన ప్రభుత్వమువారు భూమి సీలింగు పట్ట అభించిన భూములను వేదవారికి పంచి ఈయదలచుకొన్నారు. అన్ని గ్రామములలోను మన సంస్కృతికి పట్టుకొమ్మలై, నానాపట్టలను పమచుచున్న వేద పండితులకు జీవనాధారముగా ప్రభుత్వమువారు మిగులుభూములను పంచి, ప్రజలకు ఉపకారముచేసే దరని భావించు చున్నాను. వేద పరిషత్తులను, వైదిక సంస్థలను తద్విషయమై తీవ్ర కృషి చేసేదరుకాక! మత పీఠాధిపతులు ప్రభుత్వముతో సంప్రదించి ఫలింప జేసెదరని నమ్ముచున్నాను. ఇట్టి కృషి వల్ల వేద విజ్ఞానమును పోషించి, హిందూ సంస్కృతిని రక్షించుకొందురని భావించు చున్నాను.

కొకుమళ్ళ రామేశ్వరరావు, ప్రభుత్వం ఆనుపత్రి వెనుక, గంగవల్లి రోడ్, చిత్తూరు.

తెలుగంటే నిర్లక్ష్యమా?

అయ్యా! నేను తెలుగు సెకండు లోయర్ పరీక్ష చిన్న మాంబాంధ్రము (దక్షిణ) మొదట ఆక్టోబరు 1972 లో పాస్ అయ్యాను. మార్కులు ఫీజు రు. 2 కట్టినాను. తిరుగు రశీదు వచ్చిందికాని మార్కులు వంపలేదు. మరల అక్టోబరు 1973 లో హాయ్యర్ పరీక్ష పాస్ అయినాను. తరువాత రెండు సార్లు 4 రు.లు చొప్పున కట్టినాను. ఇంతవరకూ నాకు తెలుగు సెకండు పేపర్ పాస్ అయినట్టు మార్కులు జాబితాగాని, సర్టిఫికేట్లుగాని వంపలేదు. నీటిలో పాసు పాస్ అయిన ఇంగ్లీషు సెకండు పరీక్షల మార్కులు, సర్టిఫికేట్లు కూడా బోర్డు వారు పంపినారు. తెలుగంటే నర్లక్ష్యమా? రాష్ట్ర ప్రభుత్వంవారు, విద్యాశాఖవారు దీనిని గమనించ కోర్తాను.

వీరమల్లు వెంకట హరనాథ్, వీరమల్లుపోతురాజు కుమారుడు, కుప్పగూడి, భీమవరం తా. ప. గో. జిల్లా.

దివి తాలూకాలో దోమల బెడద

అయ్యా! కృష్ణా జిల్లా గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా దివి తాలూకా గ్రామాలలో దోమలు విపరీతంగా బాధపెట్టున్నాయి. సాయంత్రమయే సరికి విపరీతంగా చెలరేగు తున్నాయి. సహజంగా ప్రాయ్యక్కుంగో సరికి అదమరచి నిదర పోయే పసిపిల్లలు కూడా ఈ దోమబాటకు గురి అయి తెల్లవార్లూ నిదురపోక ఏడుస్తూ, అనారోగ్యములకు గురి అవుతున్నారు. పగల్లూ పాలం పనులలో అలసిపోయి యింటికి వచ్చిన మా బోటి రైతులకు ఆదమరచి నిదుర పోవటమనేది ఒక కలగా కన్పడుతోంది. కంటిమీదకునుకే వుండటంలేదు.

సరే! ఇక సలహాల సంగతి సరే సరి. "రైతు దేశానికి వెన్నెము" అయితే "రైతుకు వెన్నెముక అతని పశు సంపద" మా పశువులు ముఖ్యంగా ఎద్దు ఆవులు ఈ దోమబాటవలన తెల్లవార్లు తలా తోకా ఆడిస్తూనే దోమలను కొట్టుకుంటూ నిల్చునే వుంటవి. తెల్లవార్లూ నాటి నువ్వులు మోగు తూనే వుంటుంది వున్ని. తెల్లవారే సరికి నాటి ఒంటినిండా రక్తపు కాలికలే! అటు తెల్లారి లేచాక సరికి ఎర్రదనము పురిమినట్టు అవుతున్నవి. పాడి పశువులకు ఈ బాధల వలన పాడి కూడా తగ్గినది.

లోగడ ఒకటి రెండు సంవత్సరాలు ప్రభుత్వం తరఫున "మలేరియా నిరోధక శాఖ"వారుకుంటాను నల్లెలకు పట్టి డి. డి. టి.రాంటి మందులు ఇండ్లలోపల గోడ్డ పైభాగాలకు (బిళ్ళ) 'స్ప్రే'చేసారు. ఇటీవలకాలంలోవారూరావటంలేదు.

నల్లభనేని నారాయణరావు, పెదముత్తేవి కృష్ణా.

ఇదినాలోచించవలసినది

కె. రామలక్ష్మి

మగవాళ్లు రాలేదా?

ఈమధ్య నా పనిపై ఉత్తరానికి పుణ్యక్షేత్రం తిరుపతి వెళ్లడం జరిగింది— పుణ్యం—పురుషార్థం రెండూ కలిసి వస్తాయనుకున్నట్టు, అటు దేవుడి దర్శనం, ఇటు ప్రజా మనస్తత్వం రెండూ తెలుస్తాయని పించింది.

నిలితారల కోసం ప్రజలు చిరగబడడతారని పోలీసు బందోబస్తు గట్టిగానే చేశారు. అయినా పోలీసుల లాఠీ విసుళ్లకి, చతికిలాడుతున్న రోడ్లని లెక్కచేయని ఆ ఆరూ యువకుల సమూహంలా మీదా పోతున్నారు. ఏ రాజబాటో ఒక్కసారి బాల్కనీలో తలుక్కున మెరిస్తే, చాలు తప్పట్లు మిన్ను పగిలేట్టుగున్నాయి. అది ఆరాధన. ఆరాధకం అదేమో.

వాళ్ళు ఇటూ అటూ వెళ్తుగా రకపి గుడిలేని పల్లెలలో ఏరంతా దేవాలయం లోకి వెళ్ళారంటే— ఇంక మీకు పరే చెప్పుకోక్కరేలు. ఇదంతా ఎందుకు చెప్తున్నానో తెలుసా? మనిషి మనసు ఎంత బలహీనమో, అది పాడగుడికీ అందటం ఎక్కడ దూషణకి కృంగిపోతుందో— చెప్పడానికే.

వెంకటేశ్వర దర్శనం— మామూలు మనుషులకి కష్టసాధ్యం. ఎందరు ఎన్ని కబుర్లు చెప్పినా ఆరేడు గంటలు క్యూలో నిలబడి పడిగాపులు పడితే తప్పింది దైవాన్ని చూడ లేం. తీరా అంత సేపటి కష్టం మరిచి కబుర్లాడా దైవాన్ని చూడాలంటే గొబ్బని తీయడం జరుగుతుంది' అన్నాడు!

చిత్రవిచిత్రం

ఏకలవ్య వర్ణచిత్రానికి దాసరి దర్శకత్వం

సాంఘిక చిత్రాలను స్త్రీలు నిర్మించే విధంగా రూపొందించడంలో దాసరి గణుపరి వారు అప్రతి జగదోరిన నిజము.

ప్రేక్షకులు యిష్టపడే కొద్ది మందిలో దాసరి ఒకరు.

బాబ్‌అండ్‌బాబ్ ఆర్ట్స్ పిక్చర్స్ అధినేత దిడ్డి శ్రీహరిరావుకు దాసరికి పున్న స్నేహం అన్యోన్యమైనది. అవిచ్ఛిన్నమైనదీను.

ఈ మధ్య వీరికువురికి సంప్రదింపులు నిర్వహించిన కొంత ప్రచారం జరిగింది. అది నిజమా, కాదా అని యిద్దరినీ అడిగాను.

అది కేవలం కట్టుకథ. నేను శ్రీహరి రావుగారికి "ఏకలవ్య" చిత్రాన్ని డైరెక్టు చేస్తున్నాను. అని దాసరి చెప్పారు.

మన భారత కథలో కర్ణుడి పాత్రకు పున్న వైశిష్ట్యతల నికలవ్యుడి పాత్రకున్నది. ఈ పాత్రను ప్రాముఖ్యంగా ఒక అపురూప చిత్రాన్ని నిర్మించడానికి నిశ్చయించిన శ్రీహరి రావును, దర్శకత్వం చెయ్యబోతున్న నారాయణ రావును అభినందించాలి.

దర్శకుడు ఎట్టి కథనయినా ప్రజాను రంజకంగా తీయగలిగినప్పుడే, ఆ పదవికి గౌరవ ప్రతిష్ఠలు అధిస్తాయి.

దాసరి తీసుకున్న యీ కొత్త బాధ్యత అతడికి కొత్త అనుభూతిని యివ్వగలదు.

—శ్రీనివాస్.

చిత్ర సమీక్ష:

రక్త సంబంధాలు

సంఘ విద్రోహుల మూలంగా నిజాయితీ పరులయిన ఉద్యోగులకు, అధికారులకు, వారి కుటుంబాలకు ఎన్నోసార్లు కష్టాలు ఎదురవుతూ వుంటాయి. అలా కష్టాలు పాలయిన ఒక ఉద్యోగి కుటుంబ కథ నవచిత్రా ఎంటర్‌ప్రైజెస్‌వారి రంగుల చిత్రం "రక్త సంబంధాలు."

నాగలాపురం అనే సంఘ విద్రోహ మహాంగా తన తండ్రిని కోల్పోయిన, లక్ష్మి, తమ్ముడు, చెల్లెలు భారీవారి కాగా, తన తండ్రిని హత మార్చిన వ్యక్తి కోసం "ట్రస్ట్" రూపంలో అన్వేషణ సాగించి, చివరకు విజయాన్ని సాధించి, చివరకు తన యువకుని చుట్టూరా ఎన్ చిత్రం కథ నడుస్తుంది. "అసలాగ శిక్షరుగ ఆలయం" అనే పాటతో ప్రారంభమయిన ఆ పాటతో మనిగే ఈ చిత్రంలో పున్న కాబరేగీతం (క్రయిమ్, డ్రింకుల్, ఫ్రాంగ్ రాళ్ళ గంపలు. దుష్టబాగాడి, సామాన్యజీవుల కులకు కలి ఎలాగో నంతుష్టిని కలిగిస్తుంది. విజయేంద్ర కృష్ణ చాలా సామాన్యగా కనిపిస్తాడు. తన అభినయానికు అనుకూలంగా కనిపిస్తాడు. మంజు అనే జేబుదొంగగా మంజుల, పాటుతార హాలం ఈ మధ్యలలో ప్రేక్షకులకు పేతవ్యం చేశారు. లత, జ్యోతిలక్ష్మి, సత్యనారాయణ, త్యాగరాజు, ప్రభాకరరెడ్డి, కాంతారావు, అంజలి, రాజబాబు కలసి పాత్రలను ధరించారు. సత్యం సంగీత దర్శకత్వంలో సుశీల, బాలా పాడిన రెండు మధుర పాటలు క్రమంగా పుష్పాలు. మధ్యలిలో యార్లగడ్డ పరిశీలిస్తే ఆనాక్షిదాయకంగా ప్రదర్శించిన యత్నం సఫలమయ్యింది. కెమెరా దర్శకుడు పి. ఎస్.ఎన్. స్వామి నుండి చేర్చు మూడాలు. చక్కటి సెట్టింగులు పున్న ఈ చిత్రంలో డైలాగులకు, పాటలకి సందర్భానికి మరింత సొంతగా పుంటే బాగుండేది. మొత్తంగా పడకుండా పున్న "రక్తసంబంధాలు" క్రయిమ్ చిత్రాలిష్టపడే కాలక్షేపం కలిగిస్తుంది. ఇవి శ్రీ ఫిలిమ్స్ విడుదల.

—వెంకట్రావ్.

మోడురిసమస్య

టెలివిజన్ సమస్య

(10 రు. బహుమతి పొందిన లేఖ)

మా వూర్లో టెలివిజన్ ఏర్పాటు చేశారు దాని ఆ సమయాని కెప్పుడూ కరెంటు ఉండదు.

కె. వి. నాగరాజారావ్‌లు, గుమ్మడిదల, వయా నర్సాపూర్, మెదక్ జిల్లా.

బాదేపల్లి కొరత

మా వూరికి వ్యవసాయశాఖ గోదాము లేదు. ధాన్యం విల్వ చెయ్యటం కష్టంగా వుంది.

యం. అనంతసేన, కేర్. బి. రంగారావు, పట్వారి, బాదేపల్లి పోస్టు, జడ్చర్ల స్టేషను.

రాచపల్లి సమస్య

మా వూరికి కరెంటు వుంది కాని గారి పిదినప్పుడు దీపాలు వెలగవు.

పి. భాస్కరరాజు, ఇతరులు, రాచపల్లి, వయా వంటిమిట్ట, కడప జిల్లా.

కార్యాలయం లేదు

మా వూరి పంచాయితీకి కార్యాలయం లేదు.

పారెడ్డి జయరామిరెడ్డి, కంట్రాక్టరు, రామరాజు పల్లి పోస్టు, గుత్తి తాలూకా, అ. జి.

మార్కెట్ ధరలు

హైదరాబాద్

బంగారం-వెండి ధరలు

హైదరాబాదు, సెప్టెంబరు 1:—

బంగారం తులం రూ.	615—00
వెండి 1 కిలోగ్రాం	1220—00
,, 10 గ్రాములు	13—00
కలకత్తా—వెండి (రెడి) రూ.	1210

హైదరాబాద్

నూనెగింజల మార్కెట్

హైదరాబాద్, సెప్టెంబరు 1: నూనెగింజల మార్కెట్లులో ఈ రోజు హోసెనింగు ధరలు ఇట్లా ఉన్నాయి:

ఆవదపు గింజలు	రు. 164—00
,, నూనె	రు. 36 00
,, పీట్టు	రు 35—50
వేరుశనగ గింజలు	రు. 260—00
,, నూనె	రు. 71—00
,, పీట్టు	రు. 72—00

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, సెప్టెంబరు 1: యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యూనిట్ల ధరలు సెప్టెంబర్ 2వ ఇట్లా వుంటాయి: అమ్మకం రూ. 10—35, కొనుగోలు 10—05.

భార్యతో సహగమనం చేసిన భర్త.

ఒక్కూలు, సెప్టెంబరు 1: భార్యాభర్తల అనుబంధాలు వేరు చెయ్యలేని క్షీరనీరాల్లాంటివి. భర్త లేని బ్రతుకును దుర్భరంగా వూహించుకున్న ఒకానొక గుహగమనం చేసుకున్న మన పతివ్రత చెయ్యబోయింది. భర్త మరణ వార్త విన్న భార్యలు అక్కడికక్కడే ప్రాణాలు విడిచిన సంఘటనలు కూడా వున్నాయి. ఈ అనుబంధానికి చిన్న సాక్ష్యం తారకమ్యం

వుండదు. కూలి పని చేసుకొని జీవించే ఒక అట్టడుగు కుటుంబంలో ఇలాంటి ఉదంతం జరిగింది. భార్య మరణ వార్త విన గానే భర్త ప్రాణాలు వదిలాడు. ఇది రాయలసీమ చరిత్రలో అపూర్వం.

డోన్ తాలూకా ప్యాపిలి గ్రామంలో బోయ సంజన్న అనే అతను హామాలీ పని చేసుకుంటూ జీవించేవాడు. అతని భార్య కూడా కూలీనాలీ చేసి భర్తకు సాయపడుతూ వుండేది. తినడానికి వున్నా, లేకపోయినా వారు ఎంతో అన్యోన్యంగా జీవించేవారు. ఆ దంపతులకు ఒక అయిదేళ్ల కుమార్తె కూడా వుంది.

భార్య మళ్ళీ గర్భం ధరించింది. తొమ్మిదవ మాసం ఆరంభమైన వారం రోజుల్లో ఆమె అకస్మాత్తుగా కన్ను మూసింది.

వార్త విన్న భర్త బోయ సంజన్న గుండె పగిలి పోయింది. భార్య మరణించిన అరగంటలోనే అతనూ ప్రాణాలు విడిచి పెట్టేశాడు. ప్రజలంతా ఈ విషయాన్ని విచిత్రంగా చెప్పుకుంటున్నారు.

రాష్ట్రపతితో మహమ్మద్ ఇస్మాయిల్ సమావేశం

హైదరాబాదు, ఆగస్టు 31: ప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్‌ను నేడు రాష్ట్రపతి నిలయంలో కలుసుకున్నారు.

అత్యవసర పరిస్థితి ప్రకటించిన అనంతరం రాష్ట్రంలో పరిస్థితిని గురించి, ప్రధానిప్రకటించిన 20 అంశాల కార్యక్రమంగురించి తాము ఆయనతో చర్చించామని శ్రీ ఇస్మాయిల్ పి. టి. ఐ. కి. తెలియ చేశారు. తాము రాష్ట్రపతిని తిరిగి సెప్టెంబరు 12 నలను కోగలమని చెప్పారు.

రేడియో ప్రెయినింగ్

1963లోస్థాపితమై ఉచితభోజనవసతులతో కూడినరేడియో, టెలిపోను,పోట్ గ్రాఫీమున్నగు స్వల్పకాలశిక్షణవివరములకై 1రూ. ఎం.ఒ.తో (వాయండిదరభాష్టులకుఅభరుతే.20.9.75 B.T.&T.T.(Govt Regd.)College, A. T. Agraharam, Guntur-4.

హోమియోపతి

హోమియోపతినైద్యవిధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు:— ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ (సెకండ్‌ఫ్లోర్) 3/186, మౌంట్ రోడ్, మద్రాసు — 600002.

మునిసిఫ్ మేజస్ట్రీట్ కోర్టు

ఆలంపూరు.

O. P. No. 5/1975

మహబూబ్‌నగర్ జిల్లా, ఆలంపూరు తాలూకా కూడవెల్లి గ్రామ రాపుమడ్డు రైతు శేషిరెడ్డి కుమారుడైన చనిపోయిన్నట్టి డి. నాగిరెడ్డి యొక్క యోస్టేటు నిమిత్తమై

1. డి. వెంకటరెడ్డి,
2. డి. ఈశ్వరరెడ్డి,
3. వెంకటలక్ష్మమ్మ,
4. శేషమ్మ,
5. నాగేంద్రమ్మ,
6. డి. బాలమ్మ,

పై ఏడుమంది అందరు కలసి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచేత, వారి ప్రతినిధి యైన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, తాండూరు అక్షయపన్ యూనిట్, శ్రీశైలం ప్రాజెక్టు, నందికొట్కూరు వారిద్వారా చెల్లించవలసిన రూ. 37566—46 సొమ్ముకు సక్రమపద్ధతి ప్రకారము పంజూరు చేయవలసినదిగా పై ఆర్జీ దాఖలు చేసియున్నారు. పై దావా విచారణకై తే. 15—9—75 ఉదయము 11 గంటలకు వాయిదా వేయబడి యున్నది. ఈ నిమిత్తమునే దొంగిలిన్నా లెట్టి ఆక్షేపణలు ఉన్నయెడల, అట్టివారు స్వయముగా గాని లేదా వారి న్యాయవాదులు గాని ఈ నోటీసు పై నిర్ణీత తేదీ

అభివృద్ధిపనుల అమలుతీరు : నరసప్ప విమర్శ

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 31 : రాయలసీమ అభివృద్ధికి అరు సూత్రాల పథకం క్రింద కేటాయించిన నిధులు పూర్తిగా వినియోగం కానందుకు రాయలసీమ ప్రణాళిక, అభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ కె. వి. నరసప్ప నేడిక్కడ తమ విచారం వెల్లడించారు.

గ్రామీణ విద్యుదీకరణ, విద్య, గ్రామాలకు మంచినీటి సౌకర్యం కోసం ఈ నిధులు కేటాయించబడ్డాయన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి కేటాయించిన 22 లక్షల రూపాయలలో కర్నూలు జిల్లాలో లక్ష రూపాయలు మాత్రమే ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ మందకొడితనం వలనే అభివృద్ధి సాధ్యం కాదని, మనం ముందుకు పోజాలమని ఆయన చెప్పారు. జిల్లాస్థాయిలో పనులు ఏలా జరుగుతున్నాయో నెలనెలా సమీక్షించడం జరగాలని, మొత్తం ప్రాంతం అభివృద్ధిని గురించి మండలి మూడు నెలల కొకసారి సమీక్షించగలదని ఆయన తెలియచేశారు.

29న శ్రీశైలంలో జరిగిన కర్నూలు జిల్లా అధికారుల సమావేశానికి శ్రీ నరసప్ప హాజరై నేడిక్కడ వచ్చారు.

జిల్లాఅధికారులసమావేశంలో,అరుసూత్రాల పథకంక్రింద జిల్లాలో జరిగిన అభివృద్ధిని సమీక్షించడం జరిగింది. ఆ సమావేశానికి శ్రీ నరసప్పే అధ్యక్షత వహించారు.

స్వధర్మ నిర్వహణ: లక్ష్మణదాస్ ఉద్బోధ

హైదరాబాద్, సెప్టెంబరు 1 :హిందూమతం ఎంత ప్రాచీనమైనదో అంత నవనవోన్మేషమైనదనీ, హిందువులైన వారు స్వధర్మాన్ని తెలుసుకుని ఆత్మోద్ధరణకు, లోకోద్ధరణకు పాటుపడాలని పంచాయితీ రాజ్య శాఖామంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణ దాసు ఇహ ఉద్బోధించారు. మంత్రి శ్రీ ఇ. వేదవ్యాస్ రచించిన 'అణుయుగంలో హిందూమతం' అనే ఆంగ్ల గ్రంథాన్ని సంజీవరెడ్డి నగర్‌లోని కమ్యూనిటీ హాలులో జరిగిన సభలో ఆవిష్కరిస్తూ పై విధంగా చెప్పారు. శ్రీ వేదవ్యాస్ వైద్య ప్రావీణ్య మనిశిత పరిజ్ఞానాన్ని ప్రశంసిస్తూ ప్రతిజ్ఞానువు చదవవలసిన గ్రంథ మిది అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ ఎన్. కె. శ్రీ వాత్సవ శ్రీ వేదవ్యాస్ హిందూమత విశిష్టతను గూర్చి (గంథంలో వ్రాసిన గొప్ప విషయాలను ఉదహరించి ఆయన మేధాశక్తికి జోహారులర్పించారు. శ్రీ డి. విశ్వేశ్వర్మ శ్రీ వేదవ్యాస్‌గారి కుటుంబం పాండిత్యంలో ఎంత గొప్పవారిదో ఉదహరించారు. శ్రీ ప్రసాద్‌రావు స్వాగతం చెప్పారు. శ్రీ వేద వ్యాస్ హిందూమత విశిష్టతను గూర్చి వివరించారు. శ్రీమతి సుమలి కౌశల్ శిష్యబృందపు కుమారి మంగళగిరి మహాలక్ష్మి నృత్యం ఒక పాటకచేరీతో సభ ముగిసినది.

నగర వార్తలు

కమర్షియల్ కాంప్లెక్సు ప్రారంభోత్సవ స్థలం మార్పు

నగర కార్పోరేషన్ వారు తలపెట్టిన మునిసిపల్ కమర్షియల్ కాంప్లెక్సు భవనాలకు టాంకుబండు వద్ద (మత్స్యశాఖ ఎదురుగా) నేడు రాష్ట్రపతివే సాయంత్రం 5—30కి జరగాల్సిన ప్రారంభోత్సవం వాతావరణ పరిస్థితులు అనుకూలించని కారణంగా రవీంద్ర భారతికి మార్చడం జరిగింది. సమయంలో మార్పులేదని నగర పాలకసంఘం ప్రజా సంబంధాల అధికారి తెలియ చేస్తున్నారు.

డా॥ రాధాకృష్ణపై ప్రసంగం

డా: సర్వేపల్లి రాధాకృష్ణ జీవితంపై 5వ తేదీ మధ్యాహ్నం1—30కి రాష్ట్రసమాచార కేంద్రంలో ప్రఖ్యాత విద్యావేత్త శ్రీ ఎం. ఎస్. కోటేశ్వరరావు ప్రసంగిస్తారు. సమాచార ప్రజా సంబంధాల శాఖ డైరెక్టరు శ్రీమతి రాజ్యంసిన్హా సభకు అధ్యక్షత వహిస్తారు.

వేద ధర్మ ప్రచారము

మలక్‌పేటలోని దయానంద భవనంలో నేటి నుండి 7వ తేదీవరకు వీరధర్మ ప్రచారము జరుగుతుంది. ప్రతిరోజూ ఉదయం 7 గంటలనుండి 9 గంటల వరకు సాయంత్రం 6—30 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పండిత గోపదేవశాస్త్రి అధ్వర్యములో మహా రుద్రయాగము జరుగుతుంది. అనంతరం భగవద్గీత వేదధర్మాన్ని దేశము రుగుతాయి.

ఏక పాత్రాభినయం

నృత్య నాటక సమితి ఆధ్వర్యాన ఆగస్టు 28న వై. ఎం. సి. ఏ. ఆడిటోరియంలో డాక్టర్ అత్తిలి రాజగోపాలరావు రచించిన ఖడ్గ తిక్కన నిర్వేదం, ఏక పాత్రాభినయం, షాటీలు జరిగాయి. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ యు. బి. రఘువేంద్ర రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పింటింగ్ శాఖ డైరెక్టర్ శ్రీ పి. నారాయణరావు అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. పి. సత్యనారాయణకు ప్రథమ బహుమతి, శ్రీ పి. గోవిందరావుకు ద్వితీయ బహుమతి లభించాయి. అతరువాత శ్రీ సి. హెచ్. రామ సుబ్బారెడ్డి స్వాగతం చెప్పారు. శ్రీ వి. కృష్ణారెడ్డి వందన సమర్పణ చేశారు.

బొంబాయి, సెప్టెంబరు 1: పది రాష్ట్రాల మార్కెట్టు యార్డుల సేకరణ గేటి ఉదయం ప్రారంభించగా, కావలసిన 161 కోట్ల బాంకు పేర్ల ముగిసేవుటికి పూర్తిగా లభించాయని రిజర్వు బాంకు ప్రకటించింది.

వరద దెబ్బకు గురి అయిన పాట్నాలోను, పరిసర ప్రాంతాలలోను చిక్కుబడిన ప్రజలకు ఐ. వి. ఎస్. హెలికాప్టరు ఆహారము, యితర సరఫరాలు విడిచిపెడుతున్నాయి. బహుత మానాశ్రయంలో జనాను ఐ. వి. ఎస్. రవాణా విమానాల నుంచి హెలికాప్టర్లకు సరఫరాలను చేరవేయటం యీ చిత్రంలో చూడవచ్చు.

బీహార్ వరద జలాల్లో తేలుతున్న శవాలు

పాట్నా, సెప్టెంబరు 1: బీహార్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ నరేంద్రనాథ్‌కు యింత వరకు అందిన సమాచారాన్నిబట్టి బీహార్ వరదలలో నలుగురు మరణించినట్లు తెలియ వచ్చింది.

వరదలు తగ్గుముఖం పట్టినప్పటికీ నష్టం అయిదు లక్షల ప్రజలు యింకా ఎత్తు కప్పుమీద కాలక్షేపం చేస్తున్నారు. ప్రస్తుతానికి నగరంలో నూడింట రెండువంతుల జలమయంగా వున్నందువల్ల నీరు ఆగవాటు ఇప్పుడు అంతమయ్యేదీ తెలియకుండావుంది.

ఒక చెంప ప్రజలు యీ వరదలకు నానా అవస్థ పడుతూ వుండగా తొట్లలు యిదంతా ఏమీ పట్టనట్టుగా నగర మధ్య భాగంలోని గాంధి మైదాన్‌లో నలుగు వేసి చేపలు పడుతున్నారు.

పాట్నాలో వరదల్లో కనీసం 6 వేలు ఇళ్లు ధ్వంసమై పోయాయని బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు సీతారామ్‌కేసరి తెలియజేశారు.

వరదల్లో 29 గ్రామాలు మునిగిపోయాయని, వందల కొలది పశువులు నష్టమైనాయని శ్రీ కేసరి తెలిపారు.

పాట్నానగరం, రాష్ట్రంలో వరదలకు గురియైన యితర ప్రాంతాల తక్షణ అవసరాల నిమిత్తం కేంద్రం రాష్ట్రానికి నేనలసరి కోటా పైన 10 వేల టన్నులు కేటాయించినట్టు వ్యవసాయశాఖ ప్రకటించింది.

రు 37 కోట్ల ఖర్చుతో కొత్తగా 14 మధ్యతరహా ఇరిగేషన్ ప్రాజెక్టులు

2 లక్షల ఎకరాలకు నీరు: కృష్ణమూర్తి నాయుడు ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 1 : మూడు నుంచి నాలుగు సంవత్సరాల కాలంలో పూర్తయేట్టుగా వచ్చే ఏడాది ఆరంభంలో దాదాపు రు. 37 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలో పద్నాలుగు మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్నట్టు మధ్యతరహా నీటిపారుదల శాఖామంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు ప్రకటించారు.

సచివాలయంలో ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఈ పద్నాలుగు ప్రాజెక్టులలో ఏడు తెలంగాణా ప్రాంతంలో, నాలుగు కోస్తా ఆంధ్రప్రాంతంలో, మూడు రాయలసీమ ప్రాంతంలో అమలు కాగలవన్నారు.

ఈ ప్రాజెక్టులవల్ల రెండు లక్షలకు పైగా ఎకరాల భూమి కొత్తగా సాగులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు.

నీటన్నిటిని గూర్చిన దర్యాప్తు పని దాదాపుగా పూర్తయినట్లేనని, డిజయిన్లు, డ్రాయింగులు తయారవుతున్నదనీ, వచ్చే జనవరి— ఫిబ్రవరి మాసాల్లో నీటికి ముఖ్యమంత్రి శంకుస్థాపనలు జరుపుతారనీ మంత్రి చెప్పారు. ఈ ప్రాజెక్టులకు నిధులు సమకూర్చవలసిన ఆవశ్యకతపై ముఖ్యమంత్రితో తాము, చీఫ్ ఇంజినీరు (శ్రీ బి. జి. కె. మూర్తి ఇతర అధికారులు చర్చలు జరిపామనీ, వచ్చే సంవత్సరం బడ్జెట్ ప్రమాణం ప్రస్తుత సంవత్సరపు రు. 190 కోట్ల నుంచి బాగా పెరుగుతుందనీ, అందువలన ఈ ప్రాజెక్టులన్నిటికీ తగిన నిధులు కేటాయించగలమనీ శ్రీ వెంగళరావు వాగ్దానం చేశారనీ, ఈలోగా పథకాలు సిద్ధంగా వుంచమని ఆయన కోరారనీ శ్రీ కృష్ణమూర్తినాయుడు చెప్పారు. ఇటువంటివే అరు ప్రాజెక్టుల నిర్మాణం ఇటీవలనే వివిధ ప్రాంతాలలో చేపట్టిన విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ, నీటి పన్నుదలను అయిదవ ప్రణాళికాంతానికే పూర్తి చేయాలన్న పట్టుదలతో తామున్నామనీ కూడా ఆయన పేర్కొన్నారు. కొత్తగా చేపట్టబోయే పద్నాలుగు ప్రాజెక్టులు ఈ క్రింది విధంగా వున్నాయి (బాకెట్లలో పథకం ఖర్చు, సాగులోకి వచ్చే భూమి), పశ్చిమగోదావరి జిల్లాలో మజ్జిగడ్డ (రు. 68 లక్షలు—4000 ఎకరాలు) రాయలసీమలో మూడు ప్రాజెక్టుల విషయమై ఇంకా నిర్ణయం జరుగవలసి వున్నది. రు. 15 కోట్ల లోపు ఖర్చు అవుతాయని అంచనా వేయబడిన ఈ మూడిటి వలన 30 వేల నుంచి 40 వేల ఎకరాల వరకు భూమి సాగులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

వంశధార

వంశధార ప్రాజెక్టు రెండవ దశను వచ్చే ఏడాది నుంచే అమలు పరచాలని కూడా ప్రభుత్వ సంకల్పమని మంత్రి అన్నారు. ప్రస్తుతం అమలవుతున్న మొదటి దశపై రు. 17 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. రెండవ దశపై మళ్లీ అంతమొత్తం కావలసి వుంటుంది.

నాగార్జున సాగర్

నాగార్జునసాగర్ ప్రాజెక్టు అయిదేళ్ళలో పూర్తి కావడానికి ఇంకా రు. 148 కోట్లు కావాలని అంచనా వేయబడిందనీ, అందు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా రు. 10 కోట్లు, భరించవలదనీ, కేంద్రాన్ని ఏటా రు. 20 కోట్లు సహాయం చేయమని కోరుతున్నామనీ శ్రీకృష్ణమూర్తినాయుడు చెప్పారు.

సాగులోకి రాగల భూమి ఆంధ్రవదేశ్‌లో 125 లక్షల ఎకరాలు వుంటుందని అంచనా వేయబడగా, 42 లక్షల ఎకరాలు అప్పుడే సాగులోకి తేబడినదనీ, నాగార్జునసాగర్ తరత అమలులో వున్న ప్రాజెక్టులు పూర్తయితే మరొక 23 లక్షల ఎకరాలు, ఇప్పుడు కొత్తగా చేపట్టిన, చేపట్టబోతున్న వాటి వల్ల మరొక అయిదు లక్షల ఎకరాలు సాగవుతుందనీ శ్రీ కృష్ణమూర్తినాయుడు అన్నారు.

పోలీసుశాఖ ఆధునికీకరణకు రు. 50 లక్షలు

హైదరాబాదు సెప్టెంబరు 1: పోలీసు శాఖను పటిష్టం చేయడానికి రాష్ట్రప్రభుత్వం 1975—76 సంవత్సరానికి రు. 50 లక్షలను కేటాయించింది. అనేక ప్రతిపాదనల కూడా ప్రభుత్వం ఆమోదించింది.

క్రిందటేడు నవంబరులో ఏర్పాటు చేయబడిన ఫారెన్సిక్‌సైన్స్ లేబొరేటరీకి సొంత భవనం లేదు. అందువల నాంపల్లిలో అంచెవారీ కార్యక్రమం క్రింద కొత్త భవనాన్ని నిర్మించడానికి పూనుకున్నారు. ఈ కార్యక్రమంలోని మొదటి ఘట్టం క్రిందటేడు ప్రారంభమైంది. ఇప్పుడు చివరిదైన రెండో ఘట్టానికి అనుమతి ఇవ్వబడింది. మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి రు. 11 లక్షలు ఖర్చవుతుంది. ఈ ఏడాది ఆఖరులోగా ఈ భవనం పూర్తయి లేబొరేటరీని అందులో పెట్టడం జరుగుతుంది.

ఏది నిర్వహణలో అనేక పనులపై డైటి పూర్తయినుండి హైదరాబాదుకు వచ్చే పోలీసు వారికి హైదరాబాదులో వుండటానికి తగిన వసతి ఉండేది కాదు. ఈ ఏడాది నుండి ఇలా వచ్చే పోలీసువారికి హైదరాబాదులోని పోలీసు కంట్రోలు రూంలో వసతి కల్పించబడుతున్నది.

గద్వాలలో పోలీసు కార్యాలయం, విజయవాడలో పోలీసు కంట్రోలు రూం నిర్మాణం మొదటి దశ ఈ ఏడాది ప్రారంభింపబడింది.

విజయవాడ పట్టణంలో ఇప్పుడు ఒక్క సబ్ డివిజనల్ ఆఫీసరు మాత్రమే వున్నారు. ఈ ప్రధాన పట్టణం అనేక చిక్కు సమస్యలను ఎదుర్కొంటున్న దృష్ట్యా, అదనపు సబ్‌డివిజన్ ఒకటి సృష్టింపబడింది. శాంతిభద్రతలను కాపాడటానికి, నేరాలను నిరోధించడానికి, కనిపెట్టడానికి విజయవాడ పట్టణం అంతా డి. ఎస్. పి. హోదాలోని ఇద్దరు అధికారుల ఆదీనంలో వుంటుంది.

కరీంనగర్‌కు ఒక ఏ. ఆర్. స్టేషన్, నూడ కొత్త పోలీసు సర్కిల్ సబ్ డివిజన్లు, పదు కొత్త పోలీసు సర్కిల్స్, ఒక కొత్త పోలీసు స్టేషను, కొన్ని పోలీసు అవుట్ పోస్టులు మంజూరు చేయబడ్డాయి.

అవసరాల ప్రాతిపదికపై కొన్ని విద్యుదీకరణ సభకాలు, పెలిఫోన్లను అమర్చే పథకాలు మంజూరు చేయబడ్డాయి.

ఈ ఏడాది ప్రారంభంలో విజయనగర్ కాలనీలో, బంజారా హిల్స్‌లో 12 వ నెంబరు రోడ్డులో కొత్త పోలీసు అవుట్ పోస్టుల ఏర్పాటుకు, బాలనగర్ పోలీసుస్టేషన్‌ను 'ఏ' తరగతి పోలీసుస్టేషనుగా మార్చి, దానిని నగర పోలీసుల ఆదీనంలోకి తీసుకు రావడానికి అనుమతి తెల్పింది.

1969 నుండి ఏటేటా రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖను పటిష్టం చేయడానికి పెద్ద మొత్తాలను కేటాయిస్తూ వస్తున్నది. ఇదిగాక భారత ప్రభుత్వం పోలీసుశాఖ ఆధునీకరణకు ఋణాలు మరియు సహాయాన్ని అందజేస్తున్నది.

మంచిర్యాల అధ్యాపక సంఘం

మంచిర్యాల, సెప్టెంబరు 1: తెలంగాణా ప్రభుత్వ కళాశాల అధ్యాపక సంఘం, మంచిర్యాల శాఖ ఆధ్వర్యం, కార్యదర్శుల బదిలీ కారణంగా ఏర్పడిన ఖాళీలలో (శ్రీ ఎన్. సర్వేశ్వరరెడ్డి అధ్యక్షుడుగాను, (శ్రీ పి. సుభాష్ కార్యదర్శిగాను నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి శ్రీ డి. రామలింగయ్య, అధ్యక్షత వహించారు.

వీరమాచనేనికి పుత్రవియోగం

హైదరాబాద్, సెప్టెంబరు 1 :ఆర్. ఆర్. లాబ్స్‌లో పనిచేస్తున్న శ్రీ వీరమాచనేని వెంకటరత్నం ఇహ పాలుంత్రం నృతి చెందారు. ఆయన వయస్సు 32 ఏండ్లు. ఇద్దరు పిల్లలు భార్య ఉన్నారు. ఆయన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు. శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ పెద్ద కొడుకు. ఆయన ఆఫీసులో పని చేస్తుండగా మత్తుగా ఉండటం చూసి గాంధి ఆసుపత్రికి కారులో తీసుకు వెళ్ళారు. కాని ఆయన దోవలోనే మరణించారని తెలుస్తోంది. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, మంత్రి శ్రీ జె. చొక్కారావు, ప్రదేశ్ కాంగ్రెస్‌కార్యదర్శులు శ్రీ హాయ్‌శ్రీనివాస్, శ్రీ టి. వెంకట్రామయ్య, ప్రభృతులు శ్రీ వీరమాచనేని దంపతులను పరామర్శ చేశారు. వెంకటరత్నం మృతదేహాన్ని స్వస్థలమైన ఏలూరుకు తీసుకు వెడుతున్నారు.

కాంగ్రెస్‌నాయకుల హత్య

కలకత్తా, సెప్టెంబరు 1 : నిన్న రాత్రి 24—పరగణాల జిల్లా జగత్‌దల్ పోలీసు టాణా క్రింద చేరివున్న నారాయణపూరు ప్రాంతంలో శిబు ఛటర్జీ అనే కాంగ్రెసు నాయకుని ఎవరో పొడిచి చంపారు. ఎవరినీ ఇంత వరకు అరెస్టు చేయలేదని ఉన్నత పోలీసు అధికారి చెప్పారు.

వాసర ఆలయ ఉద్ధరణ

విరాళాలకు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 1: ఆదిలాబాద్ జిల్లా వాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయ ఉద్ధరణ కార్యక్రమానికి భక్తులు ఉదారంగా విరాళాలు ఇచ్చి చేయూత నివ్వాలని ఆ దేవాలయ కార్యనిర్వాహక ఉద్యోగి శ్రీ కృష్ణమాచార్యులు ఒక విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీ కృష్ణమాచార్యులు ఇట్లా తెలుపుతున్నారు. "జగద్గురు శ్రీ శృంగేరి శంకరాచార్యులచే ఆదేశించబడిన ఈ క్షేత్రోద్ధరణ కార్యక్రమము క్రమముగా కొనసాగుతోంది. ఇంతవరకు తూర్పుదిశన కొంత, ఉత్తర, పశ్చిమ దిశలలోను ప్రాకారమండపాలు పూర్తి అయినవి. తక తూర్పునవరి కొంత, దక్షిణ దిశన మంటపములు నిర్మాణము గావలసి ఉన్నవి. తరువాత దేవస్థానం వారు కట్టించిన మూడుగదులసత్రమును ఒకటే పూర్తి అయినది. దాదాపు నది గదులున్న మరొక సత్రములో స్నానగదులు ఇతర సౌకర్యములు పూర్తి చెయ్యవలసి ఉన్నది. ఇది పూర్తి అయితే ఈ గదులు యాత్రికులకు ఇష్ట నీలు అవుతుంది. ఇక్కడ మరో ఎంద గదుల పెద్ద సత్రము, భక్తుల నిరశాలలో కుటీరాల నిర్మాణము జరుగవలసి ఉన్నది. ఆలయములో ముఖ మండపానికి నుండుదేశకు లతో చేసిన యాగ మండపము సక్కాగ నిర్మాణం చెయ్యాలి. ఈ కార్యక్రమాన్ని కమివనరు శ్రీ పురుషోత్తం నాయుడుడెప్టి కమివనరు శ్రీ దేశాయి ఈ మధ్యనే పరిశీలించి వెళ్ళారు.

రోజూ అయిదారు వందల మంది యాత్రికులు వస్తూ ఉంటారు. ఇక్కడ గోదావరిపై 75 లక్షలతో రోడ్డు వంతెన కట్టే ప్రతిపాదన గూడ కేంద్రం ఆలోచనలో ఉన్నది. గోదావరివరకు దేవాలయంనుంచి పైలు రహదారి చేయబడింది. స్నానఘట్టం గూడ కట్టడమైనది.

76లో వర్ధమానదేశాలకు ప్రపంచ బ్యాంకు ఋణాలు

వాషింగ్టన్, సెప్టెంబరు 1 : ప్రపంచ బాంకు వర్ధమాన దేశాలకు 1976 జూన్‌లో అంతమయ్యే సంవత్సరంలో 700 కోట్ల డాలర్ల మేరకు ఋణాలు ఇస్తుంది. వచ్చే ఐదేండ్లలోను అనగా 1976—80 మధ్య కాలంలో సుమారు 4 వేల కోట్ల డాలర్లు ఇలా ఋణ సహాయం అందజేస్తుంది.

ప్రపంచ బాంకు అధ్యక్షులు శ్రీ రాబర్ట్ మెక్‌నమారా నేడిక్కడ బాంకు వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ఈ ఐదేండ్లలో ఇవ్వదలచిన ఋణాలలో గ్రామీణ ప్రాంతాల దారిద్ర్య నిర్మూలన కుద్దేశించిన 700 కోట్ల డాలర్లు కూడా చేరివుంటుందని తెలిపారు.

పినిల్, సెప్టెంబరు 1: ఇకపై ఏమీ వ్రాయరాదని ఆచార్య వినోబాభావే కృష్ణమ్మనాయుడు నిర్ణయం తీసుకున్నారు. తమ నిర్ణయం తమ సహచరులకు చేరు కలిగించవచ్చని ఆయన అన్నారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు :

జేబుదొంగ	సంగం, పారడైజ
ముత్యాలముగ్గు	సుదర్శన్ 70 ఎం.ఎం. అలంకార్
రక్తసంబంధాలు	సుదర్శన్ 35 ఎం.ఎం. అప్సరా, చిత్రాణి, శోభన
జీవనజ్యోతి	బాలాజి
నాయాజబార్	ప్రభాత్
అన్నదమ్ముల అనుబంధం	సాగర్
దొరు మొనగాళ్ళు	రాజేశ్వర్
నాగపూజా మహిమ	నోబుల్
అమ్మాయిల శపథం	జగత్
పంచుకోట	అంజలి
నీతి అనసూయ	రీగల్
దీపటి వెలుగులు	వెంకటేశ, సెలెక్ట్
నాకూ స్వతంత్రం వచ్చింది	దీపక్
రాజా	శారద
బలిపీఠం	బసంత్

హిందీ :

బయిద్	జమ్షద్, స్కైలైన్, నూరా ఆశా, సంగీత్
యూఫాన్	రామకృష్ణ 70 ఎం.ఎం. అలాక్, అజంతా
దొ జానూన్	రూపత్ పవార్, ప్రకాష్, యాకూత్
పాకెట్‌మార్	శేష్ మహల్
ప్రతిజ్ఞ	అశోక్, క్రిష్ణమనోహర్
పుకార్	కల్పనా
బర్సాత్ కి రాత్	లత
మిలి	మినర్వా
తాజమహల్	పాలస్
నుజుబార్	కమల్
సన్‌సేరా సంపార్	సన్‌రంగ్, షమ్, ప్రశాంత్, సుదా, టివోలి
యూదోంకి బారాత్	డ్రీంలాండ్
అమానుష్	విక్రాంతి
బస్ బూ	రాయల్
దొ జూట్	దిల్‌షాద్, నటరాజ
చోరీ మేరా కామ్	రామకృష్ణ, 35 ఎం.ఎం.
ఇంగ్లీషు	
జకరియా	ప్యారా
చిట్టీ చిట్టీ బాంగ్ బాంగ్	ఏన్ జరా
జానీ యూమా	రూప్ తేరా మస్తానా
ది క్రేజీ బాయ్స్ ఆఫ్ ది గర్ల్స్	లైట్ హౌస్
కాంకరర్స్ ఆఫ్ ది గోల్డ్ సిటీ	శ్రీనివాస, శాంతి

ఉదయంసినిమాలు

తెలుగు:

అత్మబలం	జగత్
రాము	సంగం
బాటసారి	శాంతి
శ్రీకృష్ణవిజయం	ప్రభాత్
జేమ్స్‌బాండ్ 777	వెంకటేశ
పరమానందయ్య శిష్యుల కథ	శ్రీనివాస
నిజం నిరూపిస్తా	కమల్
స్వర్ణమంజరి	సుదర్శన్ 70 ఎం.ఎం.
సంగమ: శపథం	సుదర్శన్ 35 ఎం.ఎం.
జ కాండర్	టివోక్
పాతాళభైరవి	బాలాజీ
రుద్రవీణ రాణి	రామ్‌మహల్
వెల్లెలి కన్నరం	కల్పనా
అగ్నిపిడుగు	రీగల్
అందరూ మంచివారే	హీరా
దక్షయజ్ఞం	అంజలి
సతీసావిత్రి	మినర్వా

హిందీ

జబ్‌ప్యార్ కిసీసే హోతాహై	సన్‌రంగ్
జై సంతోషిమా	దిల్‌షాద్
భరోసా	స్కైలైన్
ఏక్ జరా	విక్రాంతి
రూప్ తేరా మస్తానా	బసంత్
ఆస్‌కా పంచి	శామ్
మిలన్	జీయా
ది ట్రైన్	అజంతా
పదోష్	ప్రశాంత్
ఇంగ్లీషు	
రేయాన్స్ డాటర్	సంగీత్
ఎ కేండిడేట్ ఫర్ కిల్లింగ్	జమ్షద్
వాన్ టెడ్ జస్టిస్ జేమ్స్	నజరాజ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ శాఖ — ప్రాజెక్టు విభాగము.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వారి కార్యాలయం, పి డబ్ల్యూడి.

ఎన్. ఎస్. సి. డివిజన్ నెం. II, నందిగామ

చిట్ టెండరు నోటీసు నెం. 4/75-76

ఈ క్రింద తెలియపరచిన పనులకు లక్షల గల పి. డబ్ల్యు. డి. కాంట్రాక్టర్ల నుండి మరియు ప్రసిద్ధ సంస్థల నుండి పేర్కొనగా సీలుచేసిన టెండర్లు తేది: 25—9—1975 సా. 4 గంటలవరకు ఈ క్రింది సంతకపు దారునికి స్వీకరించబడి అదే రోజు సా. 4—30 గంటలకు హాజరైన కాంట్రాక్టర్ల తేక వారిచే గుర్తించబడిన ప్రతినిధుల సమక్షంలో తెలుపబడును.

వ.నెం.	పనిపేరు	పనిమీద విలువ	ధరావతు 1½% వంతున	సెట్టు 1కి పూర్తిచేయ సీల్డ్‌టెండర్స్ వలసినసమయంలోల్లో తోచేర్చిటెం డరుషెడ్యూలు ఖరీదు	కాంట్రాక్టు విధానము
1.	నెలదిమైనరు కి.మీ.0/0 నుండి 1.475 (పై 0/0 నుండి 0.7.220) వరకు మట్టి త్రవ్వకము పనులు	రూ 21000	రూ 315	రూ—పై 5.25	2 నెలలు రూ 2
2.	నెలది మెనసరును కి.మీ. 6.905 నుంచి 10.049 (పై. 4.2.220 నుండి 6.4.110 వరకు) మట్టి త్రవ్వకము పనులు మరియు కి.మీ. 7.666 (పై. 4.6.220) వద్ద 0.9144 కి.మీ (3 అ (డ్రాపు), కి.మీ. 8.117(పై 5.0.385) వద్ద 0.7620 మీ. (2·5 అ. (డ్రాపు), కి.మీ. 8.607 (పై. 5.2.550) వద్ద 0.6096 మీ. (2 అ. (డ్రాపు) మరియు కి.మీ.8.13 (పై 5.4.165) వద్ద 0.9144 మీ. (3 అ. (డ్రాపు), కి. మీ. 9.233(పై 5.6.110) వద్ద 0.3048 మీ (1అ (డ్రాపు), కి. మీ. 8.033 (పై 5.0.110) వద్ద 0.6.096 మీ (2 అ. (డ్రాపు) కి.మీ. 9.883 (పై.6.1.110) వద్ద 1.0668 మీ (3.5.అ. (డ్రాపు) కి. మీ. 10.301 (పై 6.3.330) వద్ద 0.3048 (1అ. (డ్రాపు) మొత్తం 8 (డ్రాపుల నిర్మాణము.	29300	440	12.50	3 నెలలు ఎల్.ఎస్
3.	ఏటూరు మేజరు యొక్క బ్లాకులో 16లో నెలది మైనరు కి.మీ. 1.000 (పై .0.5.000) వద్ద 1.2192 (4 అ. (డ్రాపు) కి.మీ. 1.167(పై .0.5.550) వద్ద 1.2192 (4 అ. (డ్రాపును), కి. మీ. 3.536 (పై. 2.1.440) వద్ద 1.2192 (4 అ. (డ్రాపును) మొత్తం 3 (డ్రాపులు నిర్మాణము.	24800	375	12.50	3 నెలలు ఎల్.ఎస్
4.	ఏటూరు మేజరుబ్లాకు 16 లో నెలదిమైనరు కి.మీ.9.786 (పై. 6.0.600) వద్ద పైపు కల్వర్టును, కి. మీ. 10.415 (పై. 6.4.055) వద్ద స్లాబ్ నిర్మించుట.	6400	100	5.25	2 నెలలు రూ 2
5.	ఏటూరు మేజరు బ్లాకు16 లోనెలది మైనరు కి.మీ.0.586 (పై.0.2.605) వద్ద 0.9144 (3 అ. (డ్రాపు), కి.మీ. 0.770/పై .0.3.550) వద్ద 1.2192 (4 అ. (డ్రాపు), కి.మీ.0.921 (పై .0.4.385) వద్ద 0.9144 (3 అ. (డ్రాపు) కి.మీ. 1.067 (పై .0.5.220) వద్ద 0.9144 (3 అ (డ్రాపు) కి మీ 1.225 (పై. 0 6.080) వద్ద 0.9144 (3 అ. (డ్రాపు), కి.మీ. 1.385 (పై .0.6.605) వద్ద 0.9144 (3 అ. (డ్రాపు), కి.మీ. 1.536 (పై 0.7.440) వద్ద 0.9144 (3 అ. (డ్రాపు) కి.మీ. 1.750 (పై .1.0.495) వద్ద 1.2.192 (4 అ.(డ్రాపు), కి.మీ. 2.055 (పై 1.2 180) 0.8144 (2.9 అ.(డ్రాపు), కి. మీ. 2.435 (పై. 1 4.110) వద్ద 0 9144 (3.055 (డ్రాపు),కి.మీ.2.637 (పై. 1.5 110) వద్ద 0.9144 (3 అ (డ్రాపు), కి.మీ. కి.మీ. 2.820 (పై 1.6.055) వద్ద 0.9144 (3 అ (డ్రాపు), మొత్తం 12 (డ్రాపుల నిర్మాణము. మరియు కి.మీ. 0.930 (పై. 0.4.430) వద్ద డైరెక్టు పైపు నిర్మాణము.	31000	465	25.00	3 నెలలు ఎల్.ఎస్.
6.	ఏటూరు మేజరు బ్లాకు 16 లో నెలదిపాలెం మైనరు కి.మీ.0.000 నుండి కి.మీ. 3.960 (పై. 0/0 నుండి 2.3.500) వరకు మట్టి త్రవ్వకం పనులు	18000	270	5.25	2 నెలలు రూ 2
7.	ఏటూరు మేజరు—బ్లాకు 16 లో కి.మీ. 15.435 (పై. 9.5.110) వద్ద సింగిల్ లేన్ వంతెన నిర్మాణము.	16600	250	6.25	2 నెలలు రూ 2
8.	ఏటూరు మేజరు బ్లాకు 16 లో కి. మీ. 13.704 (పై 8. 4.330) వ

ఎడ్యుకేషనల్

భువన విజయం,
టెక్స్టైల్ టెక్నాలజికల్ ఇన్‌స్టిట్యూట్,
వాగేశ్వరరావువంతులు రోడ్,
విజయవాడ — 520 003.

జ్యోతిషము ఆంధ్రము కాదను గ్రుడ్డి నమ్మకము మండి విముక్తులై, మీ భవిష్యత్తును మీరే తెలుసుకొనుటకు మరియు అధిక సంపాదనకు పోస్టల్ /వర్సనల్ ట్యూషన్ పొందండి. వెంకు ఫీజు రు. 5 మాత్రమే. పూర్తి వివరములకు ఒకరూపాయి ఎంఓ చేయండి.

గంగా కావేరి అనుసంధానం: ప్రభుత్వానికి ఇంజనీర్ల విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబర్ 1: దేశంలో పదేపదే వరదలు దుర్భిక్షం సంభవిస్తున్న దృష్ట్యా గంగా— కావేరీ అనుసంధాన పథకం గురించి సరిశీలన జరిపించవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికీ, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఆంధ్ర జూనియర్ ఇంజనీర్ సంఘం రాష్ట్ర మండలి ఇక్కడ సమావేశమై ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ప్రధాని 20 అంశాల కార్యక్రమానికి పూర్తి మద్దతును ప్రకటిస్తూ సమావేశం మరో తీర్మానాన్ని చేసింది. ఇంకో తీర్మానంలో బీహార్, ఒరిస్సా రాష్ట్రాలలో వరదలకు గురైన ప్రజల పట్ల సానుభూతిని వ్యక్తంచేస్తూ సహాయ కార్యక్రమాలకు గాను ఉదారంగా విరాళాలు ఇవ్వడానికి నిర్ణయించింది.

రెండేళ్ళ సర్వీసుగల జూనియర్ ఇంజనీర్లను పర్మనెంట్ చేసినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఈ సదుపాయాన్ని ఎమర్జెన్సీ ప్రతిపదికన చేర్చనున్న జూనియర్ ఇంజనీర్లకు కూడా వర్తింపచేయాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది. జూనియర్ ఇంజనీర్లకు సంబంధించి వేతన పునర్నిర్ణయ అధికారి ప్రతిపాదించిన కొత్త వేతన వ్యవస్థలో గల లోపాలను సరిదిద్దవలసిందిగా ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. వారికి సివిల్ అసిస్టెంట్ సర్జన్‌తో సమానంగా వేతనాలు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

సుఖ దాంపత్య జీవితం పొందండి

భారత ప్రఖ్యాత డా. రాయ్ (Govt. Regd)

సెక్స్ స్పెషలిస్ట్‌తో సంప్రదించండి.

శుక్లస్కన్నము, శీఘ్రస్కలనము, సుఖవ్యాధులు, నపుంసకత్వము, హస్తప్రయోగములవలన నరములు బలహీనత కోల్పోయిన యౌవన జీవితము పొందండి.

సంప్రదించు వేళలు : ఉ. 8 నుండి మ. 1 వరకు, సా. 4 నుండి రాత్రి 9.30గం. వరకు

రాయ్ మెడికల్ హాల్

అలంకార్ టాకీస్ ఎదుట, గాంధినగర్, విజయవాడ—3. ఫోన్: 74658

ప్రత్తి, మిరప పండించే రైతులకు

శుభవార్త

మీ ప్రత్తి, మిరప పంటలకు ఇక కీటకముల బెడద లేదు

ఇదిగో మీ ప్రత్తి పంటకు శ్రీరామ రక్ష

సూపర్ డీ

అతి శక్తివంతమైన కీటక నాశని సూపర్ డీ సూపర్ డీ ప్రత్తి, మిరప పంటలపై వచ్చు అన్ని కీటకములను, ముఖ్యముగా కొమ్మ, కాయలు తొలుచు పురుగులను (Bole worms) ఆకు తిను పురుగులను అతి త్వరితముగా నాశనము చేయును. సూపర్ డీ, జైపాల్ ఉద్యోగ్, ఢిల్లీవారి విశిష్ట వుత్పాదన.

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు | కమర్షియల్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా

ఆలీబేగ్ స్ట్రీట్, (బరోడా బ్యాంకు ప్రక్క) P. B. No. 305, గవర్నరుపేట, విజయవాడ

Grams : "NUTROPAL"

ఆంధ్రప్రదేశ్ డయరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్

పాల కార్డులు ముందుగా చెల్లింపు పద్ధతి

ఆంధ్రప్రదేశ్ డయరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్ నకు చెందిన అజాంపుర, చార్మినార్, ముషీరాబాద్, శాంతినగర్, పంజగుట్ట, రామకోటి, రామగోపాలపేట, మరియు తార్నాకాయంద జోనల్ ఆఫీసులు పని చేయడం ప్రారంభించి ముందుగా సొమ్ము చెల్లించే పద్ధతి మీద, పాలకార్డులు ఇవ్వడం ప్రారంభించి యున్నారు. ఈ పాలకార్డుల జారీ చేయుటకు ఆఖరు తేది 7—9—1975. కావలసిన యితర వివరములకు, మా జోనల్ ఆఫీసులకుగాని లేక ఫోన్ నెంబరు 71007 కు గాని ఆఫీసు వేళలలో సంప్రదింపగోరడమైనది.

జనరల్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ డయరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(పి)లి.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు

Smt. Aradhi Yasoda, టీచరు, రామారావుపేట, కాకినాడవారి జీవితముపై మార్చి జారీచేయబడిన నెం. 377850 80రు పాలసీ పోయినట్లు నోటీసు వచ్చినందున ఈ రోజు నుంచి 1 నెం లోపు ఎట్టి ఆక్షేపణలు రానిచో డూప్లికేట్ పాలసీ జారీచేయగలము.

(సం) డివిజనల్ మేనేజరు,
హైదరాబాద్—4, తేది 29—8—75.

కావలయును Phone: 77087

సులభ వాయిదాలలో ప్రెస్టేజ్ ప్రెషర్ కుక్కర్లు, రాగి బాయిలర్లు, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రసామగ్రి విజయవాడ, చుట్టుపక్కల ఇంటింటికివెళ్ళి ప్రచారముచేసి మెంబర్లను జేర్పించుటకు ఏజంట్లు కావలెను. మంచికమిషన్ యివ్వబడును.

వివరములకు :

కృష్ణా మెటల్ స్టోర్సు
ప్రకాశం రోడ్ - విజయవాడ-2.

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ

కాలేజ్ ఆఫ్ హోం సైన్సు, హైదరాబాదు.

ఎం. ఎస్‌సి. (హోంసైన్సు) నందలి ఫుడ్స్ అండ్ న్యూట్రిషన్ నందు ప్రవేశములు.

కాలేజీ ఆఫ్ హోమ్‌సైన్సు, హైదరాబాదునందు సెమిస్టర్ మరియు ఇంటర్నల్ అసెస్‌మెంటు సిస్టంక్రింద, ఎం. ఎస్‌సి. (హోంసైన్సు) డిగ్రీకోర్సునందలి ఫుడ్సు మరియు న్యూట్రిషన్‌నందు ప్రవేశములకై నిర్ణీత ఫారములలో దరఖాస్తులు కోరబడు చున్నవి.

ఈ యూనివర్శిటీకి సంబంధించిన హోంసైన్సు బాచిలర్ డిగ్రీ పరీక్ష పాస్‌అయిన అభ్యర్థులు లేక దీనికి సమానముగా గుర్తింపబడిన పరీక్ష యందు కనీసం రెండవ శ్రేణి, లేక ఇంటర్నల్ అసెస్‌మెంటు సిస్టంక్రింద గ్రాడ్యుయేషన్‌కు సంబంధించిన అన్ని విషయములు పూర్తిచేసిన వారి విషయమునందు 2.50 వోవర్ ఆల్ గ్రేడ్ పాయింటు వివరేజిని సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేయుటకు అర్హులు.

గమనిక: యూనివర్శిటీ / గవర్నమెంట్ ఉద్యోగమునందున్న అభ్యర్థులు డొమెస్టిక్ సైన్సునందు డిప్లొమా కలిగి బి. ఏ., లేక బి. ఎస్.సి, డిగ్రీపొందియుంటూ, టీచింగ్/రీసర్చ్ / ఎక్స్‌టెన్షన్‌నందు కనీసము 5 సంవత్సరముల అనుభవము నకు తక్కువ గాకుండావున్న సర్వీసునందున్న అభ్యర్థులు గూడా ఈ కోర్సులంద ప్రవేశము పొందుటకు అర్హులు.

14% మరియు 15% సీట్లు క్రమముగా షెడ్యూలు కులములు మరియు షెడ్యూలు తెగల అభ్యర్థులకై రిజర్వు చేయబడినవి. ఈ సీట్లు యూనివర్శిటీయొక్క నిర్ణీత విధానము ననుసరించి పంచబడును. మరియు 85 శాతము సీట్లు 1974 ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ (రెగ్యులేషన్ ఆఫ్ అడ్మిషన్స్) ఆర్డరు ననుసరించి స్థానిక అభ్యర్థులచే పూర్తి చేయబడును.

అన్ని వివరములుగల దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టస్‌లకు "రిజిస్ట్రార్, ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ, అగ్రికల్చరల్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్, రాజేంద్రనగర్, హైదరాబాద్ — 500030 వారికి రు. 3 లు (రూపాయలు మూడు మాత్రం) స్వయముగా చెల్లించి, పొందవచ్చును. పోస్టుద్వారా పొందగోరువారు రు. 3—50 లను మనియార్డరు ద్వారా పం. "రిజిస్ట్రార్, ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ, అగ్రికల్చరల్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్, రాజేంద్రనగర్, హైదరాబాదు—500030" వారినుండి పొంద వచ్చును.

అన్ని విధముల భర్తీచేసిన దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్‌నందుగల జాబితా ప్రకారము అన్నింటినీ జతపరచి రిజిస్ట్రారునకు తేది 25—9—1975 నాడు గానీ అంతకు ముందుగాగానీ చేరునట్లు పంపవలయును. ఆ తేదీకి తరువాత చేరిన దరఖాస్తులు అంగీకరింపబడవు.

ఎస్. విఠల్‌రావు,
రిజిస్ట్రార్.

కీటకముల భారినుండి
మీ ప్రత్తి పైరు రక్షించటానికి

కామధేను కీటక నాశని స్ప్రే చేసి వాటి బాధను తొలగించి అధిక దిగుబడి పొందండి.

మీ ప్రత్తి పైరును రక్షించు కొనుట అత్యావసరమైయున్నది. ప్రకృతి సిద్ధంగా సృష్టించ బడ్డ ఈ కీటకములు మీ పైరును ఎదగనివ్వకుండ చేస్తూ యుంటాయి. అందువల్ల, వాటి బారి నుండి విముక్తి పొందుటకై ప్రత్యేకంగా తయారు చేయబడిన శక్తివంతమైన కామధేను కీటకనాశని స్ప్రే చేయండి. అట్లు వాటి బారినుండి రక్షణ పొంద వచ్చును. పైరుపై కీటకముల యొక్క తాకిడి లేకుండా కాపాడు కొన వచ్చును. మీరు అధిక దిగుబడి మరియు హెచ్చు లాభాలు గడించ వచ్చును.

మా శక్తి వంతమైన కీటక నాశకములు :
సల్ఫాన్, కమెథియాన్, నెవిథేన్,
కమెడ్రిన్, ఎండోకామ్,
బెనెహెక్సాల్, డైహెక్సాల్,
కాపాక్సిల్, కార్బిన్, టాక్సాటాక్స్,
మరియు డై టాక్స్,

పూర్తి వివరములకు వ్రాయండి.

తయారుదారు :
కామధేను పెస్టిసైడ్స్
కృష్ణా భవన్, 1879 తపాలా పేట్, విజయవాడ-2.

ఢిల్లీ లాటరీలు : Lottery—F—10—75 తేది 29 ఆగస్టు 1975

న్యూఢిల్లీ, పార్లమెంటు వీధి, ఎన్.డి.ఎం.సి. హాలు నందు తేది 29—8—75 సా. 6—00 గంటలకు జరిగిన ఢిల్లీ లాటరీస్ 70 వ డ్రా ఫలితములు క్రింద ప్రకటించబడినవి.

మొదటి బహుమతి:— రు. 100000 (లేక సౌత్ ఢిల్లీలో ఎం.ఐ.జి. ఫ్లాట్ ఒకటి మరియు రు. 35000) K 177901

రెండవ బహుమతి:— రు. 10,000 (లేక దానికి బదులు టి. వి. సెట్ మరియు రిఫ్రిజిరేటర్ L 103240

మూడవ బహుమతి:— (6)రు. 1,000 ఒక్కొక్కటి. G 196685 H 188687 I 132829 J 127924 K 186947 L 173882

4వ బహుమతి— (1800) రు. 50 ఒక్కొక్కటి. (ప్రతి సీరీస్‌లో ను 300 ప్రతి సీరీసులో ఈ క్రింది మూడు అంకెలతో అంతమయ్యే అన్ని నెంబర్లకు.

సీరీస్	G 781	H 664	I 729	J 915	K 329	L 750
	654	475	753	608	987	703
	944	590	163	485	509	334

స్వాతంత్ర్య దిన సందర్భమున 14-8-75 న జరిగిన సూపర్ మినీ డ్రా ఫలితములు

మొదటి బహుమతి (2)	రు. 7500 ఒక్కొక్కటి	H 107089	I 100354	
రెండవ బహుమతి (6)	రు. 1000 ఒక్కొక్కటి	G 133573	H 133063	I 153529
		J 177332	K 183684	L 147518
మూడవ బహుమతి (6)	రు. 500 ఒక్కొక్కటి	G 111235	H 101167	I 194272
		J 170289	K 144621	L 131309
నాలుగవ బహుమతి (24)	రు. 100 ఒక్కొక్కటి G, H, I, J, K & L సీరీస్‌లలో	101222	145135	101696 146224
అయిదవ బహుమతి (48)	రు. 50 ఒక్కొక్కటి G, H, I, J, K & L సీరీస్‌లలో	161171	115683	195322 145660 196784 192573 112947 166505

మొదటి, రెండవ బహుమతులు గెలుపొంది టిక్కెట్లు కలిగియున్నవారు తమ టిక్కెట్లు లోబాటు పాస్‌పోర్టు సైజుఫోటోను మొదటి తరగతి మేజిస్ట్రేట్‌చే అటెస్టుచేయించి స్వయంగా జాయింట్ డైరెక్టర్, ఢిల్లీ లాటరీస్, ఢిల్లీ డెవలప్‌మెంటు అథారిటీ, వికాస్‌భవన్, ఐ. పి. ఎస్టేట్స్, న్యూఢిల్లీవారికి దాఖలు చేయవలెను. ఇతర బహుమతులు గెలుపొందినవారు బహుమతి మొత్తమునకు సాధారణమైన స్థాయిపుడు రశీదును బహుమతి టిక్కెట్లు వెనుకవైపు సంతకంచేసి, పూర్తి చిరునామా వ్రాసి, పై రసీదు జతపర్చి రిజిస్టర్డు పోస్టులో పంపవలెను. బహుమతి పొందిన టిక్కెట్లన్ని కూడా 28 సెప్టెంబర్ 1975 లోపు దాఖలు చేయవలెను.

గమనిక:— వార్తాపత్రికలో ఫలితముల ప్రకటన జరిగినపుడు ఏవైన తప్పులుపడినను, పొరపాటు ముద్రణాలకు ఢిల్లీ లాటరీస్‌కు బాధ్యతలేదు.

29-7-75 వ తేదీన జరిగిన 69 వ డ్రా యందు మొదటి బహుమతి గెలుపొందినవారు

మొదటి బహుమతి రు. 1,00,000/— కుమారి వనితా రాణి శర్మా, కంటోన్‌మెంటు, కాన్పూర్.

మొదటి మూడు స్థానములు పొందిన ఏజెంట్లు :

1. మెసర్స్ వైశ్య ఏజన్సీ, 173—ఎం. జి. రోడ్, కలకత్తా. (ఫోన్ నెం. 335573) అప్పగించిన బై మెసర్స్ ఎస్. ఎస్. మార్కా, 12, మోహన్ సింగ్ మార్కెట్, న్యూఢిల్లీ (ఫోన్ నెం. 312080), శ్రీమతి ఆషా మోహన్, బి—230, వెస్ట్ పటేల్ నగర్, న్యూఢిల్లీ & మెసర్స్ బెంగాల్‌లాండ్ జైన్, 214— టి. హెచ్. రోడ్, మద్రాసు.
2. శ్రీ ఎస్. డి. భార్గ, షాప్ నెం. 11, మోహన్ సింగ్ మార్కెట్, న్యూఢిల్లీ (ఫోన్ నెం. 312500). అప్పగించిన బై శ్రీ కె. ఎల్. గంజు, 26, మోహన్ సింగ్ మార్కెట్, న్యూఢిల్లీ. (ఫోన్ నెం. 311281).
3. శ్రీ బి. సి. తక్కర్, అపుట—సైడ్ కాలుపూర్ గేట్, అహమ్మదాబాద్. అప్పగించిన బై మెసర్స్ పటేల్ ఏజన్సీ, 1020/బి రిడ్ రోడ్, ధనసూత్ర హోల్ ఎదురుగా. అహమ్మదాబాద్ & మెసర్స్ వి. కుమార్, 12, మూలమార్ ఎస్టేట్, సి. పేస్, న్యూఢిల్లీ)

బాగుగా పని చేసిన యితర ఏజెంట్లు : శ్రీ హెచ్. కె. సాహ్నా, లాటరీ ఏజన్సీ, హిరా పూరి హరి మందిర్ రోడ్, ధన్‌బాద్. మెసర్స్ క్యాప్ ఎంటర్‌ప్రైజెస్ C/o కనక్ లాటరీ ఏజన్సీ, కదమ్ ఖాన్, పాట్నా. శ్రీ బి. సి. ఖురానా, 3—ఖుషిద్ మార్కెట్, సాదర్ బజార్, ఢిల్లీ. శ్రీ విజయ్, బి—71, న్యూ గోవిందపురా, నియర్ గాంధి పార్క్, ఢిల్లీ—51. శ్రీ లాల్‌సింగ్, ఆరోరా, దోబిమోహా. కర్నాల్.

తేదీ 29-4-75 న జరుగనున్న మా మరుసటి 71 వ డ్రా యందలి ప్రత్యేక అకర్షణలు

మొదటి బహుమతి రూ. 1,00,000 (లేక దక్షిణ ఢిల్లీలో ఎం.ఐ.జి. ఫ్లాట్ మరియు రు. 35000 నగదు) | రెండవ బహుమతి రు 20,000 (ఒక్కొక్కటి రు. 4000 వంతున అయిదు)

మరియు వందలాది యితర నగదు బహుమతులు గలవు.

10-9-1975 న మినీ డ్రా మొదటి బహుమతి రు. 10,0000 (రెండు రు. 5000 లేక బదులుగా మోటార్‌సైకిల్ రెండవ బహుమతి రు. 5000 (ఒక్కొక్కటి రు. 1000 వంతున అయిదు)

మరియు అనేక ఇతర నగదు బహుమతులు గలవు. అంతయును ఒక్క రూపాయితోనే.

ఢిల్లీ లాటరీస్‌లో పెట్టుబడి పెట్టి మీకై మీరే సహాయకారిగా రూపొందించుకోండి.

గమనిక ప్రైజు లిస్టు పూర్తిగా కావలసినవారు స్వంత అడ్రసు గల స్టాంపులు అంటించిన కవరు పంపినయెడల పంపబడును.

(H. N. Fotedar)
జాయింట్ డైరెక్టర్, ఢిల్లీ లాటరీస్.

భారత ప్రభుత్వము
డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ

టెండరు నం. NFC/Accts/Sales/1—45/75. తేదీ 27—9—75 నాటికి చేరవలెను. ఒక సం. పర్యంతము రన్నింగ్ కాంట్రాక్టు పద్ధతిపై పనికిరాని ఉత్పత్తుల యిందు ఒకటిగా లభించు సోడియం నైట్రేట్ సొల్యూషన్‌నుతమ్ముటకు ఫైనాన్స్ & అక్కౌంట్సు ఆఫీసర్ న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, మవులాలి, హైదరాబాద్—500762 నారిచే టెండర్లు కోరబడు చున్నవి. సమగ్ర వివరణలు: కన్షన్‌ట్రేషన్ సుమారు 100 గ్రాములు లీటర్ సోడియం నైట్రేట్ గాను మరియు సుమారు 5. గ్రాములు లీటర్ సోడియంహైడ్రాక్సైడు గాను లభించ గల పరిమాణం నెలకు 75 నుండి 100 క్యు. ఎం. టెండరు డాక్యుమెంటు మరియు వివరణలు రూ. 5 లు క్రాసు చేసిన ఐ. పి. ఒ. పై అధికారి పేర్న సికింద్రాబాద్ హెడ్ పోస్ట్ ఆఫీసునందు చెల్లింపబడునట్లు పంపి తేదీ 10—9—75 వరకు పొందవచ్చును. davp 645(170)/75

శ్రీ సర్వోదయ (ఆర్ట్స్ & సైన్స్) కాలేజి
నెల్లూరు.

ఈ క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఇంగ్లీషులో సీనియర్ లెక్చరర్ అండ్ హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు.
2. ఎకనమిక్స్‌లో ఫస్టు పోస్టు ఆఫ్ లెక్చరర్
3. కామర్సులో లెక్చరర్

అర్హతలు:— అభ్యర్థులు ఆయా సబ్జక్టులలో మొదటి లేక రెండవ తరగతి ఎం. ఏ. డిగ్రీతో 50% పగటు మార్కులకు తగ్గకుండా పొంది ఉండవలెను. లెక్చరర్ల ఉద్యోగములకు లెక్చరరు/జూనియర్ లెక్చరరుగా అనుభవముగల అభ్యర్థికి ప్రాధాన్యతచూపబడును.

ఇంగ్లీషులో సీనియర్ లెక్చరరు మరియు హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు ఉద్యోగమునకు అభ్యర్థి లెక్చరరుగా కనీసం అయిదు ఏండ్ల అనుభవము కలిగి ఉండవలెను.

అర్హతలు, వయసు, అనుభవము వగైరా పూర్తి వివరములతో దరఖాస్తులు ఈ క్రింది సంతకపుదారునికి 10 సెప్టెంబరు 1975 లేదీలోపు చేరవలెను. దరఖాస్తు కాపీలను రిజిస్ట్రార్, ఎస్. వి. యూనివర్శిటీ, తిరుపతివారికిని మరియు జిల్లా విద్యాశాఖాధికారి నెల్లూరువారికి పంపవలెను. సర్వీసులో ఉంటున్న అభ్యర్థులు తమ పై అధికారుల ద్వారా దరఖాస్తులు పంపుకోవలెను.

సి. సి. సుబ్బారాయుడు,
సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్.

శుభవార్త

మా థియేటర్

పద్మప్రియ

ప్రథమ వార్షికోత్సవ శుభ దినం తేదీ 2-9-1975 (ఈ రోజు) నుండి ప్రేక్షక మహాశయులకు

"ఏర్ కండిషన్డ్"

సదుపాయమును అందజేయుచున్నామని తెలియజేయుటకు మిక్కిలి సంతసించుచున్నాము.

ప్రేక్షక మహాశయులు, మా శ్రేయోభిలాషులు యింతవరకు అందజేసిన ఆదరాభిమానములకు మేము సర్వదా కృతజ్ఞులమని తెలియజేయుచు, ఇకముందుకూడ తమ చేయూత, సహాయ సహకారములను అందజేయగలందులకు మనవి చేయుచున్నాము.

★

లక్ష్మీ ఫిలింస్ వారు విడుదల చేసిన

సమతా ఆర్ట్స్ వారి జేబుదొంగ (ఈస్ట్‌మన్ కలర్) ను

మా ఏర్ కండిషన్డ్ థియేటర్‌లో కలుసుకొనండి.

ఇట్లు, మేనేజిమెంటు
థియేటర్ పద్మప్రియ (A/C)
భానుగుడి జంక్షన్ వద్ద, కాకినాడ-3.